వ్యాకరణ వ్యాసచంద్రిక

మూడవ భాగము

ప్రభుత్వమువారి 1949 నూతన ప్రణాళిక ననుసరించి

★

ఉభయభాషాప్రవీణ
ప్రతాప రామకోటయ్య పి ఓ యల్

★

ప్రకాశకులు
భారత్ పబ్లిషింగ్ కంపెనీ, తెనాలి.

సర్వహక్కులు 1950 0-14-0

పీఠిక

1949 సంవత్సరము ప్రభుత్వమువారు ప్రకటించిన నూతన ప్రణాళికను అనుసరించి ఈ వ్యాకరణ వ్యాసచంద్రిక రచింపబడినది

ఇందు వ్యాకరణ - వ్యాస - లేఖా విషయములు కలవు వ్యాకరణము వ్యాసము అనునవి కేవలము అభిన్నములేకాదు, మఱి పరస్పరాశ్రయములు కూడను అంగ్లవాఙ్మయమువందు ఉత్తమవ్యాసముల కెట్టి ప్రసిద్ధికలదో ఉత్తమలేఖలకుగూడ అట్టి ప్రసిద్ధియే కలదు

విద్యుక్తమైన భాషను వేర్చుటకును రచనాసామర్థ్యమును అభివృద్ధి పఱుచుకొనుటకును వ్యాకరణ వ్యాసలేఖలు ఎంతేని ఉపకరింపఁ గలవు అంతియే గాక ఇవి విద్యార్థుల పరిశీలనాశక్తిని వర్ణనసామర్థ్యమును పెంపొందింపఁ జేయఁ గలవు

ప్రాంతీయ భాషా బోధన సందర్భమున వారమువకుఁ గల నాలు పీరియడులలో వ్యాస వ్యాకరణములకు మూడు పీరియడులు నిర్ణయించుట చేతనే నూతన ప్రణాళికాకర్తలు ఈ విషయముల కెంత ప్రాముఖ్య మిచ్చి వారో స్పష్టపడఁ గలదు

ఇందలి యభ్యాసములు కేవల లాంఛనములు గావు వైవిధ్యమును పర్యంతము ఇందలి ప్రధాన గుణములు వీనిని సక్రమముగా చేయించినచో పారము లందలి యెల్లవిషయములను విద్యార్థుల లేతచిత్తములయందు స్థిరాంకితములు కాఁగలవు

పాఠములయందు తారాచిహ్నములు (*) గల యంకెలు మాత్రము అను సూచించు వని తెలిసికొనఁ బ్రార్థితులు

ఇట్టి వివేకముతోడను శ్రద్ధతోడను వ్రాయఁబడిన ఈ "వ్యాకరణ వ్యాసచంద్రిక" విద్యార్థులయం పోదరోపాధ్యాయులయం అధికారులయం అదరాభిమానములం బడయఁగలదని విశ్వాసము

మోదుకూరు
20-5-1949

ప్రతాప రామకోటయ్య

విషయసూచిక

వ్యాకరణ భాగము

		పుట
1	అచ్చులు (హ్రస్వదీర్ఘములు హల్లులు)	1
2	పూర్ణానుస్వారము - అర్ధానుస్వారము - విసర్గ	3
3.	హల్లులు - అంతస్థములు - కకటశేష	6
4	పదములు - తత్సమము	10
5	పదములు . తద్భవ - దేశ్య - అన్యదేశ్యములు	12
6	సామాన్య సంశ్లిష్ట వాక్యములు	14
7	మహావాక్యము	17
8	కర్తరి, కర్తరిప్రకృతికములు సింహావలోకనము	19
9	విధిక్తులు - వాచకములు [లింగములు] సింహావలోకనము	29
0	ద్వౌపవిధిక్తికములు	86
11.	సముచ్చయములు	38
12	సంస్కృతము సవర్ణదీర్ఘసంధి	41
13	తెలుగు సంధులు అకార, ఉకారసంధులు సింహావలోకనము	47
4	తెలుగు సంధి - ఇకారము - నామవాచకము	54
15	త్రికసంధి	56
16	సంధి . గసడదవాదేశము	59
17	సమాసములు	63
18	సాంస్కృతిక - ఆచ్చిక మిశ్రములు	65
19	సమాసములు . తత్పురుషము	69
20.	కర్మధారయము	73

21 విశామచిహ్నముల పింఠోదలోకనము 75

♦ 22-23-24-25 పాఠములు వ్యాకరణ భాగమున ఇచ్చినను సౌలభ్యార్థము వ్యాసభాగమునకే జేర్చబడినవి

వ్యాసభాగము :

1 పరిచ్ఛేదము - దాని నిర్మాణము 81
2 వ్యాసరచన 85
3. ఉపక్రమణము - వికరణము - ఉపసంహారము 89
4 అసమగ్ర కథాపూరణము 95
5 వార్తాపరిచ్ఛేద వ్యాసము 99
6 సూక్ష్మాంశ వివరణ వ్యాసము 101
7 చిహ్న విశదీకరణ వ్యాసము 104
8 విశదీకరణ వ్యాసము 107
9 సంగ్రహవ్యాసము 111

లేఖాభాగము.

10 (i) వ్యవహారలేఖ 14
(ii) కర్తవ్య లేఖ 15

వ్యాకరణ వ్యాసచంద్రిక

మొదటి పాదము

అచ్చులు హ్రస్వదీర్ఘములు హల్లు

* 1. ఆంధ్రభాషయందు అచ్చులు పదునాఱు.
అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ
అచ్చు లనగా విడిగా నుచ్చరింపఁబడఁగల యట్టివి
అనఁగా వానికి ప్రాణము గలదు. అదికారణముగా
అచ్చులను ప్రాణములు స్వరము లందురు
మఱియొక విషయము. మనభాషలో ఎచటనేని
అచ్చుపై అచ్చు ఉండదు.
కా = క్ + ఆ ఇచట హల్లుపై అచ్చు గలదు.
టి = ట్ + ఇ ఇచట హల్లుపై అచ్చు గలదు
కృ = క్ + ఋ ఇచట హల్లుపై అచ్చు గలదు.
* 2. ఇతరాక్షరముల సాయము లేకయే విడిగా నుచ్చరింపఁ
బడఁగలవి అచ్చులు.
* 3. అచ్చులకు ప్రాణములు స్వరములు అని యందురు
ఈ క్రింది వానిని జూడుఁడు.
అ ఇ ఉ ఋ ఌ ఎ ఒ — ఇవి పొట్టివి అనఁగా దీర్ఘ
ముగా నుచ్చరింప నవసరము లేనివి.
* 4. అచ్చులలో, అ ఇ ఉ ఋ ఌ ఎ ఒ – అను ఏడును
హ్రస్వములు.

ఈ క్రిందివానిని జూడుఁడు.

ఆ ఈ ఊ ఊ ఋూ ౠూ ఏ ఐ ఓ ఔ—ఇవి పొడుగువి. అనఁగా వీనిని దీర్ఘముగా నుచ్చరింపవలయును.

* 5. అచ్చులలో ఆ ఈ ఊ ఋూ ౠూ ఏ ఐ ఓ ఔ అను తొమ్మిదియు దీర్ఘములు
ఌ ౡ అను అక్షరములకు అంతగా వాడుక లేదు.

* 6. ఆంధ్రభాషయందలి హల్లులు ముప్పదియేడు.

క ఖ గ ఘు ఙ చ చ ఛ జ ఝ ఞు ఞ
ట ఠ డ ఢ ణ త థ ద ధ న
ప ఫ బ భ మ య ర ఱ ల వ శ ష స హ ళ.

హల్లులు విడిగా ఉచ్చరింపఁ బడఁగూడవు. ఇవి అచ్చులతోఁ జేరి ఉచ్చరింపఁ బడుచున్నవి.

క అనఁగా క్ + అ = క. అసలుహల్లు క్ అనునది. దానిని విడిగా ఉచ్చరించుట కష్టముగదా అందుచే 'అ' అను అచ్చుతోఁ జేరి, క అని పిలువఁబడుచున్నది. క,చ ట, త ప మొదలగు హల్లులకు సాయముచేగాక విడిగా నుచ్చరింపలేము. వీనిని అచ్చులసాయముచే విడిగా నుచ్చరించుట గల్గు చున్నది.

* 7. హల్లులను ప్రాణులు వ్యంజనములు అని యందురు.

పరామర్శ

1. ప్రశ్నలు

1 అచ్చులన వేమి? 2 ఆంధ్రభాషయందు అచ్చు లెన్నగలవు?
3. అచ్చుల సామాంతరము లెవ్వి? 4 హ్రస్వములు దీర్ఘములు

ఆవశేషము: 5 ఆంధ్రభాషయందలి హల్లులెన్ని? ఆవియెవ్వి?
6 హల్లులకుగల సామాంతరము లెవ్వి?

2. అభ్యాసము.

ఈ క్రిందివాని యందలి యచ్చులను హల్లులను గుర్తించునది
దీర్ఘాచ్చులను పేర్కొనుము

1. రాముఁడు ఇపుడు ఎటకు పోవుచున్నాడు
2 రంగఁడు ఆడుచు పాడుచు ఆరుబయలుచుచున్నాఁడు
3 ఎంతవిద్వాంసుఁడున్నను చదువు అక్కఱలేదా?
4 ఆహా! ఎంతపని జరిగినది తొలకో!

సాధకము

హ్రస్వాచ్చు మొదలుగల పదములను మాటిని వ్రాయుఁడు
దీర్ఘాచ్చు మొదలుగల పదములను మాటిని వ్రాయుఁడు

2 వ పాఠము

పూర్ణానుస్వారము– అర్ధానుస్వారము– విసర్గ

* 1. ఈ క్రింది అక్షరములను జూడుఁడు

ఁ (అరసున్న), ం (నిండుసున్న), ః (విసర్గ)
ఁ , ం, ః అను వానిని మనము విడిగా నుచ్చరింప లేము.

ఈ క్రిది వానిని చూడుఁడు.

వీఁడు – వీడు. అరసున్న ఉన్న మొదటిపదము ఎట్లు ఉచ్చరింతుమో, అరసున్న లేని రెండవ పదమును అట్లే

ఉచ్చరించుచున్నాముగదా పదమునందు లేనపుడును దీనికి ధ్వనిలేదు.

* 2 అరసున్నకు విడిగా నుండునపుడుగాని పదమున నున్న పుడు గాని ధ్వని లేదు.

ఈ క్రింది వానిని జూడుఁడు

వంట, గంప వీనిని జదువుఁడు.

సున్న తీసివేసి చదువుఁడు ఉచ్చారణమునందు భేద మగపడు చున్నది.

* 3. నిండుసున్నకు విడిగా నున్నపుడు ధ్వనిలేదు. పదము నందుండునపుడు ప్రత్యేకమైన ధ్వని కలదు

ఈక్రింది వానిని జూడుఁడు.

దుఃఖము, అంత పురము—వీనిని చదువుఁడు.

ఇందున్నవి విసర్గలు. వీనినితీసివేసి చదువుఁడు. ఉచ్చా రణమునందు భేదమగపడుచున్నదిగదా వీనిని విడిగా నుచ్చరింపలేముగదా

* 4. విసర్గమునకు విడిగానుండునపుడు ధ్వనిలేదు. పదము నందుండునపుడు ప్రత్యేకమైన ధ్వని కలదు.

ఈక్రింది వానిని శ్రద్ధగా పరిశీలింపుడు.

(1) పాఁడి. (2) గంట. (3) దుఃఖము

(ప్+అ=పా) (గ్+అ=గ) (ద్+ఉ=దు)

ఇందలి మొదటి పదమునందలి అరసున్న 'అ' అను అచ్చుమీఁద నున్నది. రెండవపదమునందు నిండుసున్న 'అ' అను అచ్చుమీఁదనున్నది. మూఁడవ పదమునందు విసర్గము 'ఉ' అను అచ్చుమీఁద నున్నది.

దీనిని బట్టి అరసున్న, నిండుసున్న, విసర్గలు హల్లుల వలెనే అచ్చుల సాయములేక పలుకఁబడఁజాలవని తెలియుచున్నది ఈరీతిగా ఇవి హల్లుల గుణమును గలిగి యున్నవి.

మఱియొక విషయము. ఎప్పుడును అచ్చుపై అచ్చు ఉండదుగదా అట్లేఅరసున్నమీఁదగాని, నిండుసున్నమీఁదగాని విసర్గముమీఁదగాని ఎప్పుడును అచ్చుఉండదు. ఈరీతిగా ఇవి అచ్చుల గుణమును గలిగియున్నవి. అందుచే వీనిని ఉభయము లందురు.

*5 ఁ ం ఃః—ఈమూఁటిని ఉభయములందురు.

ఉభయములనఁగా అచ్చులయు హల్లులయు గుణములు కలవి. మనమిప్పుడు ఈ క్రింది విషయమును గ్రహించినారము. ఆంధ్రభాషయందు పదునాఱు అచ్చులును, మూఁడు ఉభయములును ముప్పదియేడు హల్లులును ఉన్నవి. అనఁగా ఆంధ్రభాషయందు ఏఁబదియాఱు అక్షరములు గలవు.

ప్రశ్నలు పరామర్శ

1. అరసున్నకు ధ్వని కలదా?
2. ధ్వని సందర్భమున అరసున్నకును నిండుసున్నకును గల భేదమును తెలుపుము.
3. విసర్గ యనఁ గేమి?
4. ఉభయాక్షరము లెవ్వి?
5. వాని కా పేరేల వచ్చినది?

సాధకము

అరసున్నను ఉపయోగించుము రెండు పదములను విసర్గను ఉపయోగించుము రెండు పదములను వ్రాయుము

3 వ పారము

హల్లులు - అంతస్థములు - కకటరేఫ

తెలుఁగు భాషయందు హల్లులు ముప్పది యేమఁగల వని మనము తెలిసికొంటిమి గదా

* 1. హల్లులలో 'క మొదలు మ వఱకు గల యక్షరము లను స్పర్శములందురు. స్పర్శములు 27.
ఇవి అయిదు వర్గములుగా విభాగింపఁబడి యున్నవి.

1. క వర్గము	క ఖ గ ఘ ఙ	5
2. చ వర్గము	చ ఛ జ ఝ ఞ	7
3. ట వర్గము	ట ఠ డ ఢ ణ	5
4 త వర్గము	త థ ద ధ న	5
5. ప వర్గము	ప ఫ బ భ మ	5
	స్పర్శములు	27

స్పర్శ యనఁగా తగులుట. స్పర్శములు పలుకుసమయ మున పెదవులు మొదలగునవి తగులుచు వికివడు చుండును. అందుచే వీనిని స్పర్శము లంగురు.

ఈ క్రింది అక్షరములను జూడుఁడు.

" క చ ట త ప " ఇవి పరుషముగా (కఠినముగా) ఉచ్చరింపఁ బడుచున్నవి.

* 2. వర్గుల మొదటి అక్షరములగు " క చ ట త ప అను నాఅక్షరములు పరుషములు.

ఈ క్రింది అక్షరములను జూడుఁడు.

గ ఙ జ ఞ డ ద బ

వీనిని పలుకునపుడు ఉచ్చారణము మృదువుగా నున్నది గదా.

* 3. గ జ డ ద బ – అను నాఅక్షరములు సరళము లనఁబడును.

ఈ క్రింది యక్షరములను జూడుఁడు.

ఙ మ ఞ ణ న – వీనిని ఉచ్చరింపుఁడు. వీనిని ఉచ్చరించునపుడు నాసికయొక్క సాయము కావలసివచ్చుచున్నది. కావున వీనిని అనునాసికము లందురు.

* 4. ఙ మ ఞ ణ న – అను నయిదక్షరములు అనునాసికము లనఁబడును.

* 5. నకారమును ద్రుతమందురు.

ఈ క్రింది యక్షరములను జూడుఁడు.

య ర ల వ.

వీనిని జాగ్రత్తగ ఉచ్చరించి ఏమిజరుగునో శ్రద్ధగా జూడుము. ఇవి ఉచ్చరించునపుడు గాలి ఎక్కువగా ఈవలకు వచ్చుచున్నది. మఱియు నోటి లోపలిభాగమున కొద్దిపాటి స్పర్శము కలుగుచున్నది. వీనిని అంతస్థము లందురు.

* 6. య ర ల వ–అను నాల్గక్షరములను అంతస్థము లందురు.

ఈక్రింది యక్షరములను జాగ్రత్తగా జూడుఁడు.

శ ష స హ ళ

ఇవి బెట్టగా పలుకఁబడు చున్నవి.

* 7. శ ష స హ ళ – అను నయిదక్షరములకు ఊష్మము లందురు.

హల్లుల విభాగమును మఱియొక విధముగా చేసికొన వచ్చును.

క చ ట త ప — అను నాలుకు పరుషములు గదా.

గ జ డ ద బ అను నాలుకు సరళములు గదా.

* 8. ఈ పండ్రెండు అక్షరములు కాక మిగిలిన హల్లులు అన్నియు స్థిరములు అనఁబడును.

ఈ క్రింది యక్షరమును జూడుఁడు.

ఱ–దీనిని ప్రత్యేకాక్షరముగా కొందఱు వేరొకటి చున్నారు. ఇది తగినదని కాదని కొందఱందురు.

కకార షకారములయొక్క సంశ్లేషము క్ష. 'క్ష' అను నక్షరమును 'ఱ' అని పలుకుట పరిపాటియైనది. ఇప్పటికిని వంగీయులు మొదలగువారు దీనిని 'క్ష' అనియే ఉచ్చరింతురు. మనము మాత్రము 'ఱ' అని యుచ్చరించు చున్నాము.

* 9. ఱకారమును సంయుక్తాక్షరమును వర్ణసమామ్నాయ మున ప్రత్యేకాక్షరముగా పరిగణించుట అంత సమంజసము కాదు.

ఈక్రింది యక్షరమును జూడుఁడు.

అం. దీనినిఁ బండితరాయందురు బండి 'ఱా' అనగా శకటరేఫము, 'ర' అనుదానిని వర్ణసమామ్నాయమున నేర్చికొంటిమి. దానిని సాధురేఫ మందురు. సాధురేఫమున కును, శకటరేఫమునకును ఉచ్చారణయందు స్పష్టమైన

భేదము గలదు. రూపమునందును స్పష్టమైన భేదము గలదు అప్పకవి మొదలగువారు దీనిని వేఱుపఱముగా లెక్కించి యున్నారు. బాలవ్యాకరణమున ఇదివేఱుపఱముగా లెక్కింపఁబడియుండలేదు మనపూర్వులు ఈ రెండుపఱములను వేని స్థానమున వానిని ఉచితముగా వాడుచుండెడివారు కాలక్రమమున ఆ నియమము సడలిపోవుచున్నది.

* 10. అ' అను దానిని శకటరేఫ మందురు సాధురేఫ శకటరేఫములకు రూపమునందును, ఉచ్చారణమునందును స్పష్టమైన భేదము గలదు.

పరామర్శ

ప్రశ్నములు

1 స్వర్ణములు, అంతస్థములు ఉష్మములు అనఁబేమి?
2. పరుషసరళములు అనునాసికములు అనఁబేమి?
3 రకారమునకు ఱకారమునకు గల భేదములఁ దెలుపుఁడి?

అభ్యాసము

ఈ క్రిందివాని యందలి పరుషసరళములను అనునాసికములను అంతస్థములను సాధుశకటరేఫములను వీడిచూపుఁడి
రామాఁడు కమలములను గోసికొని వచ్చుచున్నాఁడు
వర్ణంగులు అంపశతో దూలము గోయుచున్నాఁడు.
అణా పెట్టిన గట్టిపెన్సిలు వచ్చెను
నేను చెప్పినవిషయము జ్ఞప్తియుండున్నదా?

సాధకము

ఒక్కొక్క పదమున ఒక్కొక్క అంతస్థ ముండునట్లుగా మూఁడుపదములు వ్రాయుఁడు
ఒక్కొక్క పదమున ఒక్కొక్క ఊష్మాక్షర ముండునట్లుగా రెండుపదములు వ్రాయుఁడు.

4 వ పారము
పదములు-తత్సమములు

ఈ క్రింది వానిని జూడుము.

రాముఁడు సీత శంభువు, పిచ్చమ్మ పుస్తకము, చెట్టు రా, పో — ఇవి పదములనఁబడును. ఎందు వలన? వీనికి రూఢియైన యర్థము గలదు. ప్రయోగించుటకు తగిన స్థితియం దున్నవి. ఇందు కొన్నింటి యందు మూఁడును, కొన్నింటియందు రెండును, కొన్నింటియందు ఒకటియు అక్షరములు గలవు.

* 1. ప్రసిద్ధమైన యర్థము కలిగి, ప్రయోగించుటకు తగిన స్థితియందుండు అక్షరముగాని అక్షర సమూహము గాని పదమనఁ బడును.

పై పదములయందు రాముఁడు అనునది 'రామ అను సంస్కృత శబ్దమునకు సమమైన స్థితిలో నున్నది సీత అను నది సీతా అను సంస్కృత శబ్దమునకు సమమైన స్థితి లో నున్నది 'పుస్తకము అనునది పుస్తకమ్ అను సంస్కృత శబ్దమునకు సమమైన స్థితియందున్నది పిచ్చమ్మ, చెట్టు, రా పో, అనునవి సంస్కృతశబ్ద సంబంధములేని తెలుఁగు పదములు.

రామ - సీతా - శంభు - పుస్తక శబ్దములను తెలుఁగు పదములుగా జేయుటకు మనమేమి చేసితిమి?

రామశబ్దమునకు ఉ కారమునుజేర్చి 'డు' అను ప్రత్య యమును విధించితిమి. అపుడది రామ + ఉ + డు = రాముఁడు అని అయినది.

సీతాశబ్దమునకుదీర్ఘము తీసివేసితిమి. అపుడది సీత అను రూపము నందినది

శంభు శబ్దమునకు 'వు ప్రత్యయము జేర్చగా 'శంభువు అను రూపము నందినది.

పుస్తక శబ్దమునకు 'ము ప్రత్యయము జేర్చగా పుస్తకము అను రూపము సిద్ధించినది.

* 2 తెలుగు ప్రత్యయములు చేరిన సంస్కృత శబ్దములను తుదిదీర్ఘములకు హ్రస్వమువచ్చిన సంస్కృతశబ్దములును, తెలుగుపదములై తత్సమములనఁ బఁగును.

* 3 తత్సమము అనఁగా సంస్కృత శబ్దముతో సమమైన రూపముగల శబ్దము అని అర్థము.

పరామర్శ

ప్రశ్నలు

పద మనఁజేమి? తత్సమములు అనఁజేమి? దృష్టాంతము లిచ్చుచు వివరించునది

అభ్యాసము.

ఈ క్రింది వానియందలి తత్సమపదములను గుర్తించునది

రాముఁడు, సీత, లక్ష్మణుఁడు అరణ్యములకు పోయిరి. అందు వృక్షములు మృగములు పర్వతములు ఉండెను మార్గము అన్నియు కంటకములతో నిండియుండెను.

5 వ పారము

పదములు . తద్భవ – దేశ్య – అన్య దేశ్యములు

ఈ క్రింది పదములను జూడుఁడు.

అరదము, లచ్చి, జడ చిచ్చు

ఇందు రథము అను సంస్కృత శబ్దమునుండి అరదము అను తెలుఁగుపదము పుట్టుచున్నది.

సంస్కృత లక్ష్మి శబ్దమునుండి లచ్చి అుతెలుగు పదము పుట్టుచున్నది.

సంస్కృత జటా శబ్దమునుండి జడ' అను తెలుగు పదము పుట్టుచున్నది.

సంస్కృత శుచి శబ్దమునుండి చిచ్చు అుతెలుగుఁ పదము పుట్టుచున్నది.

* 4. సంస్కృత శబ్దమునుండి కొన్ని మార్పులుచెంది కొన్ని తెలుఁగుపదములు పుట్టుచున్నవి.అట్టివానినితద్భవము లందురు.

* 5. తద్భవము అనగా (తత్+భవము) ఆ సంస్కృత శబ్దమునుండి పుట్టినవి యని యర్థము.

ఈ క్రింది వానిని జూడుఁడు.

పాలు, పెరుగు, పైరు పంట, కూరగాయలు.

ఇవి మన తెలుగు దేశమున ప్రవాహ రూపములుగా వాడఁబడుచున్న తెలుఁగు పదములు వీనికిని సంస్కృత శబ్దము లకును మఱి ఇతర భాషాశబ్దములకును ఎట్టిసంబంధమును లేదు.

* 6. దేశమునందు ప్రవాహరూపముగా వాడఁబడు శబ్దములు దేశ్యము లనఁ బడును.

ఈ క్రింది పదములను జూడుఁడు.

తహసీలుదారు మైలు.

ఇందు, తహసీలుదారు అనునది ఉర్దూ భాషనుండియు మైలు అనునది ఆంగ్లభాష నుండియు తెలుఁగు లోనికి వచ్చినవి.

* 7. అన్య దేశభాషల నుండి మన తెలుఁగు లోనికి వచ్చిన పదములు అన్యదేశ్యములనఁబడును.

* 8. తెలుఁగు పదములు, తత్సమములు, తద్భవములు, దేశ్యములు, అన్యదేశ్యములు అని నాలుగు విధములుగా నుండును

పరామర్శ

ప్రశ్నలు

తద్భవపదము లనఁజేమి? రెండు దృష్టాంతము లిచ్చునది.
దేశ్యము లనఁజేమి? ఒక్కొక్క దానికి రెండు దృష్టాంతము లిచ్చునది

పదములనఁజేమి? ఒకయక్షరముగల పదములను రెంటిని మూడక్షరములుగల పదములను మూఁటిని, అయిదక్షరములుగల పదములను రెంటిని వ్రాయుఁడు

అభ్యాసము.

ఈ క్రిందిదివానియందలి తద్భవదేశ్య పదములను వేరిచూపునది
రామఁడు ప్రతిదినము కొంచపాలు త్రాగును
అరణ్యములలో పులులు సింహములు ఉండును

పీతలు అరడమూలెక్క తిరుగుచుంటమ
ఆడవుల్లలో కాహచిచ్చులు చెలరేచుందుమ

పూరించుట

1. క్రింది వాక్యములలో గీతలు గలచోట్లతత్సమ పదములలో పూరింపుడు

1 ———బడికిపోవుమన్నాడు 2 —వచ్చుచున్నది
3 నేను——ఇపుడు పోఁజాలను 4 నీవు—— పెట్టెలో
4 పెట్టితివా?

2. ఈక్రిందివాక్యములలో గీతలుగలచోట్లు తత్సమపదములలో పూరింపుడు.

1 ——దేవుఁడూరేగుచున్నాడు
2 ———ఉడ్చుచున్నది
3 సీత — — లో పూవులు పెట్టుకొన్నది.

సాధకము.

ఒక్కొక్క దానిలో ఒక్కొకతత్సమ పదమువాడుచు రెండు వాక్యములు వ్రాయుఁడు ఒక్కొక్క దానిలో ఒక్కొక్క తద్భవపద ముపయోగించుచు రెండువాక్యములు వ్రాయుఁడు. దేశ్యముల నుపయోగించుచు ఒకవాక్యము వ్రాయుఁడు ఆన్య దేశ్యముల రెంటిని రెండువాక్యములలో నుపయోగింపుఁడు.

6 వ పాఠము

సామాన్య సంశ్లిష్ట వాక్యములు

ఈ క్రింది వాక్యములను జాగ్రత్తగా గమనింపుఁడు.

1. చంద్రుఁడు చల్లని కాంతులను వెదజల్లుచున్నాఁడు
2. మనము పెలవులలో హైదరాబాదు పోవుదము.

ఈరెండు వాక్యములు ఒకసమాపక క్రియతో అంత మందుచున్నవి మొదటి వాక్యమున వెదజల్లు చున్నాడు. అనునది సమాపక క్రియ.

* 1. ఒక సమాపకక్రియతో పూర్తియగు వాక్యము సామాన్య వాక్యము. (Simp e sentence)

ఈ క్రింది వాక్యమును జాగ్రత్తగా పరిశీలింపుడు.

బాగుగచదువ కువేనిపరీక్షయందు జయమందఁగలవు ఈవాక్యమును జాగ్రత్తగ పరిశీలించినచో ఇందు రెండువాక్యములు కలవని గుర్తింపఁ గలము అవి యేవి!

1. బాగుగ చదువుకువు

2 పరీక్షయందు జయమందఁ గలవు.

ఇందు మొదటి వాక్యము రెండవ వాక్యమునకు ఒక విధమైన కారణ మగుచున్నది గదా ఈరెంటిని గలిపి ఏక వాక్యమును జేయుటకు మనమేమి చేసితిమి!

మొదటి వాక్యమునకు 'ఏని అనుదాని జేర్చి, రెండు వాక్యములను కలిపితిమి. ఇందు పరీక్షయందు జయమందఁ గలవు అనుదానికి 'బాగుగ జదువుకువేని అనునది అవాంతర కారణమగుచున్నది. అందుచే దానిని అవాంతర వాక్యమందుము.

* 2. అవాంతర వాక్యములో కూడియుండునది సంశ్లిష్ట వాక్య మనఁబడును (Comp ex sentence)

ఈ క్రిందివాక్యములను జాగ్రత్తగా పరిశీలించునది.

చంద్రుడు ఉదయించినన్ వెన్నెల విలసిల్లును.

ఈవాక్యమునందు 'విలసిల్లును' అనునది సమాపక క్రియ. జాగ్రత్తగ గమనించినచో, ఈవాక్యమునందు మఱి యొక అసమాపకక్రియ గలదనియుమనముగ్రహింపఁగలము. ఆ అసమాపక క్రియవీది? ఉదయించినన్ — అను 'ఇనన్' ప్రత్యయాంతమైన అసమాపక క్రియ

సమాపక — అసమాపకక్రియలతో వాక్యము రెండుభాగము లగుచున్నది. అవియేవియో చెప్పఁగలవా?

1. చంద్రుఁడు ఉదయించిన (అసమాపకక్రియ)

2. వెన్నెల విలసిల్లును (సమాపకక్రియ)

అసమాపకక్రియ గలవాక్యము అసంపూర్తి వాక్య మనఁబడును. సమాపక క్రియగల వాక్యము పూర్తి వాక్య మనఁబడును.

* 3. అసంపూర్తి వాక్యముతో గూడియుండు వాక్యము గూడ సంశ్లిష్ట వాక్య మనబడును. (Comp ex Sentence)

ప రా మ ర్శ

ప్రశ్నలు

సామాన్య వాక్య మన నేమి? సంశ్లిష్ట వాక్యమన నేమి? దృష్టాంత ములతో వివరించుము

అవాంతరవాక్యమన నేమియో దృష్టాంతము లిచ్చుచు వివరించుము.

అభ్యాసము :

ఈ క్రిందివాక్యముల యందుగల సామాన్య వాక్యములను సంశ్లిష్ట వాక్యములను గుర్తించి అవి అట్లగుటకు కారణములు తెలుపుము

1 మాబడిలో పూలతోటలు పండ్లవృక్షములు గలవు

2 నేను పూవులు కోసి, ఇంటికి వచ్చుచున్నాను.

3 నీవు త్వరగాపోవుటకని రైలుబండి అంద లదు

4 అగ్గిపుల్ల సేవలో రథములు గుర్రములు ఏనుగులు గలవు

సాధకము

సామాన్య వాక్యములను రెండు సంశ్లిష్ట వాక్యములను రెండు సాంతముగా వ్రాయుము

---

7 వ పాఠము

మహావాక్యము

ఈ క్రిందివాక్యమును జాగ్రత్తగ గమనించుటకు.

సీతారామ లక్ష్మణులు అరణ్యములకు పోవుచుండగా పౌరులందఱు "మేము అందులకు అంగీకరింపము" అనుచు అడ్డగించిరి

ఈ వాక్యమునందలి సమాపక -అసమాపక క్రియలను జాగ్రత్తగ గుర్తింపుము

అసమాపక	సమాపక
పోవుచుండగా	అంగీకరింపము
అనుచు	అడ్డగించిరి

ఇందు రెండు అసమాపక క్రియలు రెండు సమాపక క్రియలు గలవు గదా దీనినిబట్టి మన మీ వాక్యమును నాలుగు భాగములు చేసికొనగలము క్రిందిభాగములను జూడుము.

1, సీతారామ లక్ష్మణులు అరణ్యములకు పోవు చుండఁగా,

2 పౌరులందఱు అనుచు

3 మేము అంగీకరింపము.

4. పౌరు లందఱు అడ్డగించిరి.

ఇందు మొదటిది అసంపూర్తి వాక్యము. (అసమాపక క్రియతో నున్నది గాన)

రెండవది అసంపూర్తివాక్యము(అసమాపక క్రియతో నున్నది గాన్న)

మూఁడవది అవాంతరముగా వచ్చిన వాక్యము.

నాల్గవది ముఖ్యమైన సంపూర్తి వాక్యము.

*4. అసంపూర్తి - అవాంతర - ముఖ్య వాక్యములతోకూడి యుండునది మహావాక్యము. (Compound Sentence)

ఈ క్రింది వాక్యమును జదువుఁడు.

గోపాలుఁడు వచ్చునేని ఈ కార్యము నెఱవేఱును. ఇందు గోపాలుఁడు వచ్చును (ఏని) అను నది అవాంతర వాక్యము.

ఈ కార్యము నెఱవేఱును — ఇది ముఖ్యవాక్యము.

*5. అవాంతర వాక్యము తోడను ముఖ్యవాక్యము తోడను గూడియుండునదియు మహావాక్యమే. (Compound Sentence)

పరామర్శ

ప్రశ్నలు

సంశ్లిష్ట వాక్యమున నేమి నీ రెండు దృష్టాంతము లిచ్చువది మహావాక్య మనగేమి నీ రెండుదృష్టాంతము లిచ్చువది.

అభ్యాసము

ఈ క్రింది వాక్యములను పరిశీలించి అవి సామాన్య సంశ్లిష్ట మహా వాక్యములలో ఏతెగకు చెందుచున్నవో వివరించునది

1 సూర్యుడు ఉదయించినన్ కలువలు వికసించును

2 ఎండ కాలమున ఎండలు మెండుగా కాయును

3 నీవు చెప్పునది సబబుగానున్నది కాబట్టి దానికి నేనొప్పు కొందును

4 భగవాసుడు నదులను కల్పించెను మానవుడు కాలువలను కల్పించెను

5 'ఓరీ నానుమంతా నిన్ను ఒంపవలయునన్; అపుడుగాని కామువకు నాసత్తా తెలియదు అనుచు రావణుడు మాన మంతుని కారాగారమందుంచెను

8 వ పారము

కళలు దృతప్రకృతికములు

సింహావలోకనము

* 1. ఆంధ్రభాష యందలి పదములన్నియు ద్రుతప్రకృతిక ములు, కళలు అని రెండు విధములుగా నుండును.
* 2. ద్రుతమనగా నకారము.
* 3. ద్రుత మంతమందుఁ గలవి ద్రుతప్రకృతికములు.
* 4. ద్రుత మంతమందు లేనివి కళలు.

ప్రకృతప్రకృతికములు

1 నామ విభక్తులయందు

ఈ క్రింది ప్రత్యయములను జూడుఁడు.

ని, ను, లఁ, . ..	ద్వితీయావిభక్తి
చేతఁ, చేఁ, తోడఁ, తోఁ	తృతీయావిభక్తి
కొఱకు, ( ) .. .	చతుర్థీవిభక్తి
వలఁ కంటెఁ ( ) .	పంచమీవిభక్తి
కిఁ, కుఁ ( ) లోఁ, లోవలఁ	షష్ఠీవిభక్తి
అందుఁ, నఁ .	సప్తమీవిభక్తి

* 5. పై వన్నియు ప్రకృతాంతములు ఈ ప్రత్యయములతో కూడిన పదములన్నియు ప్రకృతప్రకృతికములు.

ఈ క్రిందివానిని జూడుఁడు.

డు ము, వు లు	ప్రథమావిభక్తి
కై . .	చతుర్థీవిభక్తి
పట్టి	పంచమీవిభక్తి
యొక్క . .	షష్ఠీవిభక్తి
ఓ. ఓయి, ఓసి ఓరి,	. . సంబోధనప్రథమావిభక్తి

* 6. ప్రథమ. కై, యొక్క, సంబోధన ప్రత్యయములు కళలు.

క్రియా విభక్తుల యంచలివి

ఈ క్రిందివానిని జూడుఁడు.

ఏకవచనము

ఉత్తమపురుష
- పాడుచున్నాను . .. వర్తమానము
- పాడితిని .. . . .. భూతము
- పాడఁగలను .. . భవిష్యత్తు
- పాడుదును . .. తద్ధర్మము

పైవాని చివర ద్రుతము గలదు. కావున ద్రుతప్రకృతికము లందురు.

గమనిక. ద్రుతము సందర్భము ననుసరించి 'ని ను ఁ, గా' మాఱుచుండును.

* 7. ఉత్తమ పురుషము నాలుగుకాలములయందలి ఏకవచన క్రియలు ద్రుతప్రకృతికములు (అనగా 'నేను' అనునది కర్తగాఁగల క్రియలన్నియు)

ఈ క్రిందివానిని జూడుఁడు.

ఏకవచనము

ప్రథమపురుష పాడెను .. భూతము.

- పాడును
- పాడెడును
- పాడెడిని

} తద్ధర్మము

- పాడెడఁ
- పాడుతఁ

} ఆశీరాద్యర్థకములు.

వీనిచివర ద్రుతమున్నది. కావున ఇవి ద్రుతప్రకృతికములు.

* 8 భూత తద్ధర్మార్థక క్రియలు పురుషైక వచనంబులును. ఆశీరాద్యర్థకములగు ఎఱ్ఱ,-తెఱ్ఱ" ప్రత్యయములును ద్రుతప్రకృతికములు.

ఈ క్రిందివానిని జూడుఁడు.

పురుష	ఏకవచనము	బహువచనము
ఉత్తమ		పాడుచున్నాము
		పాడితిమి
		పాడగలము
		పాడుదుము

పురుష	ఏకవచనము	బహువచనము
మధ్యమ	పాడుచున్నావు	—పాడుచున్నారు
	పాడితివి	—పాడితిరి
	పాడఁగలవు	—పాడఁగలరు.
	పాడుదువు	—పాడుదురు.
ప్రథమ	పాడుచున్నాఁడు	పాడుచున్నారు / పాడిరి.
	పాడఁగలఁడు	పాడఁగలరు / పాడుదురు.

ఆశీరాద్యర్థకము— పాడుఁగాక

వీనికి అంతమందు ద్రుతములేదు. కావున ఇవి కళలు.

* 9 క్రియలయందు ని, ను అనునవి అంతమందు లేని వన్నియు కళలు.

*10 ఆశీరాద్యర్థకమగు 'కాక అనునది కళ

లాక్షణి కావ్యములు (అసమాపకక్రియలయందలివి)
ఈ క్రిందివానిని జూడుఁడు.

పాడుచున్ శత్రర్థకము (చున్ ప్రత్యయాంతము)
పాడఁ పాడఁగన్ తుమున్నార్థకము(అఁ ప్రత్యయాంతము)
పాడుచున్ ఆనంతర్యార్థకము (చున్ ప్రత్యయాంతము)
పాడిన్ . చేదర్థకము (ఇన్ ప్రత్యయాంతము)
వీనిచివర ద్రుతముగలదు కావున ఇవిద్రుతప్రకృతికములు.

* 11. శత్రర్థక–తుమున్నార్థక–ఆనంతర్యార్థక – చేదర్థకములు ద్రుతప్రకృతికములు.

ఈ క్రింది వానిని జూడుఁడు

పాడి .. . క్త్వార్థకము (ఇ ప్రత్యయాంతము)
పాడక. వ్యతిరేకక్త్వార్థకము (అక ప్రత్యయాంతము)
పాడుట . ..భావార్థకము (ట ప్రత్యయాంతము)
పాడము వ్యతిరేకభావార్థకము (అము ప్రత్యయాంతము)
వీని చివర ద్రుతము లేదు. కావున ఇవి కళలు.
ప్రతి పదోక్తావ్యయము లుదలివి —

ఈ క్రింది వానిని జూడుఁడు

ఎల్ల, ఇక, ఎట్టకేలకు, కైవడి, వలె, పోలె, క్రమ్మఱ, పిమ్మట, పిదప, గ్రక్కున కావున మొదలగునవి. వీనిచివర ద్రుతముగలదు. కావున ఇవి ద్రుతప్రకృతికములు.

* 12. ఎల్ల మొదలగు నవ్యయములు ద్రుతప్రకృతికములు.
ఈ క్రింది వానిని జూడుఁడు

అవుడు, ఇవుడు ఎవుడు ఔర, ఆహా, అక్కటా కటకటా, ఇంచుక, కొంచెము ఏమి ఏది, అయ్యో, మొదలగునవి.

* 13. అవుడు మొదలగు నవ్యయములు కళలు.
ఈ క్రింది వానిని జూడుఁడు

కవియు పండితుఁడును.

ఇందలి 'యు' ను అనునవి సముచ్చయములు.
ఇవి ద్రుతమంతమందు గలవి కావున ద్రుతప్రకృతికములు.

* 14 సముచ్చయములైన 'యు-ను' అను నవి ద్రుత ప్రకృతికములు.

పరామర్శ

ప్రశ్నలు :

కళ లనఁగేమి? ద్రుతప్రకృతికము లనఁగేమి?
నామ విభక్తుల యందలి ద్రుతప్రకృతికములను జేర్చినది
క్రియల యందలి కళలను జేర్చినది
లాక్షణికావ్యయముల యందలి కళ లెవ్వి?
ప్రతిపదోక్తావ్యయముల యందలి ద్రుతప్రకృతికము లెవ్వి?
(పై ప్రశ్నము లన్నింటి దృష్టాంతము లిచ్చుచు వివరించునది)

అభ్యాసము

ఈక్రిందివానియందలి కళలను ద్రుతప్రకృతికములను గుర్తించి అవి యట్లనుటకు కారణము తెలుపునది

1 రంగఁడు పతుగెత్తుచు పడి, చేతులఁ, బిఱుఁగఁగొట్టుకొనెను
2: రామఁడును సీతయు, లక్ష్మణుఁడును అడవికి వెళ్లిరి

3 నేను పాఠము చదివితిని.
4 రంగడు నిద్ర లేవలేదు
5 నీవు పరీక్షయందు జయమందుదువు గాక
6 నీకు పరీక్షయందు జయమొ కలుగుగాక
7 చంద్రుడు ఉదయించెడు కిటికీలు వికసించును
8. వారు వచ్చిరి కావున ఈపని పూర్తి అయినది
9 గోపాలునియొక్క పుస్తకమును ఎవరు దొంగిలించిరి
20 బోరా ఆగుట మెంత వేగముగ పరుగెత్తుచున్నది

సాధకము

రెండు కర్మపదములను ఉపయోగించుము ఒక వాక్యమును వ్రాయుడు రెండు ప్రకృతిక్రియలను ఉపయోగించుము ఒక వాక్యమును వ్రాయుడు

9 వ పారము

విభక్తులు — వాచకములు (లింగములు)

పింగళలోకనము

1. విభక్తులు

ఈ క్రింది వానిని జాగరూకతతో గమనింపుడు

బాలుడు జలము శంభువు పుస్తకము లు

పై పదములకు డు ము వు లు ప్రత్యయములు చేర్పబడి యున్నవి. ఈ పదము లన్నియు ప్రథమావిభక్తికి చెందినవి.

* 1. ప్రథమావిభక్తియందు డు, ము వు లు అను ప్రత్యయము లుండును.

ఈక్రిందివానిని జూడుము :

రాముఁడు, గోపాలుఁడు.

ఈమూఁడు పదములకు డు' ప్రత్యయము చేర్పఁబడి యున్నది.

ప్రత్యయములు చేరనప్పటి రూప మెట్లుండును ?

రామ, గోపాల అని యుండును..

ప్రత్యయములు చేరునప్పు డెట్టి మార్పులు జరుగు చున్నవి?

రామ + డి + డు = రాముఁడు; గోపాల + డి + డు = గోపాలుఁడు.

ప్రత్యయము చేరు నపుడు శబ్దము తుది అకారము ఉకారమగును. తరువాత ప్రత్యయము చేరును.

రామ, గోపాల — అనునవి అకారాంతములు మహద్వాచకములుగదా

* 2. డు ప్రత్యయము అకారాంతములును మహద్వాచక ములును అగు శబ్దములపై ఏకవచనమున వచ్చును
* 3. డు ప్రత్యయము చేరునపుడు శబ్దముతుదిని ఉకారము వచ్చును.
* 4. డు ప్రత్యయము చేరఁదగు శబ్దములు డు మంతము లనఁ బడును.

ఈ క్రింది వానిని జూడుఁడు :

శంభువు, శంభుఁడు; విష్ణువు, విష్ణుఁడు.

ఇవిఉకారాంత శబ్దములు మహద్వాచకములు.

ఉకారాంత శబ్దములకు 'వు అను ప్రత్యయమును చేరు చున్నది.

శంభుఁడు అను రూపమున ఉకారాంత శబ్దమునకును 'డు ప్రత్యయము చేరుచున్నదిగదా.

* 5. ఉకారాంతములైన మహద్వాచకములకు ఏక వచన మున 'వు ప్రత్యయము చేరును. డు ప్రత్యయము చేరుటయుఁ గలదు.

ఈ క్రింది వానిని జూడుఁడు

పుస్తకములు వనములు బడులు శంభులు హరులు రాములు.

* 6. అకారాంతములైన అమహత్తులకు ఏక వచనమున సాధారణముగ 'ము ప్రత్యయము వచ్చును.

* 7. బహువచనంబున లు ప్రత్యయము వచ్చును.

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది.

వనము, జలము

ఇవి అకారాంతములు. అమహత్తులు

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది.

అప్ప, అక్క, అమ్మ, చెల్లి పడఁతి.

ఇవి మహద్ వాచకములు. ప్రథమా విభక్తి యం దున్నవి. ఏకవచనమునం దున్నవి. వీనికి ప్రథమావిభక్తి ప్రత్యయములు చేరుట లేదు.

* ఓ. తెలుగున సాధారణముగ మహతీ వాచకములకు ప్రథమావిభక్తి ఏకవచనమున ప్రత్యయములు చేరవు.

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించుము.

ఒల్ల నిప్పు గాలి, నేల.

ఇవి ప్రథమా విభక్తియం దున్నవి. ప్రథమావిభక్తి ప్రత్యయము లెవ్వియు వీనిని చేరకయున్నవి. సాధారణముగా మహతీ వాచకములకు ప్రత్యయములు చేరవని మనము పైని చదివి యుంటిమి. మహతీ వాచకములు కాకపోయినను వీనికిని ప్రత్యయములు చేరకయున్నవి.ఇట్టివానిని స్త్రీసమము లందురు.

* 1. స్త్రీసమములకు స్త్రీవాచకము (మహతీవాచకము) లకు వలెనే ప్రత్యయములు చేరవు.

ఈ క్రింది వానిని జూడుము. .

వనములు వధువులు జలములు ధేనువులు , శంభువులు

ఇవి బహువచనమునం దున్నవి 'లు ప్రత్యయమును గమనింపుము బహువచన లు ప్రత్యయమునకు పూర్వము ము వు ము వు అనునవి వరుసగా నున్నవి. అవి ఆగమముగా నచ్చిన ప్రత్యయములు. అంతియేగాని ప్రత్యయములు గావు

వనము ఇచట 'ము' అనునది ప్రత్యయము.

వనములు ఇచట 'ము ఆగమముగా వచ్చినది.

దీని ము ప్రత్యయ మనరాదు. తెలుగున ప్రత్యయము పై ప్రత్యయ ముండదు గాదా

* 12 "ము వు" అనునవి ప్రథమా బహువచనాదులు పరమగునపుడు ఆగమముగా వచ్చును.

2 వాచకములు

* 1. తెలుఁగున మహద్వాచకాది భేదముఁజేసి పదములు మూఁడు విధములుగా నుండును.

1. మహద్వాచకము. 2. మహతీవాచకము

3. అమహద్వాచకము.

ఈ క్రింది వానిని జదువుఁడు రాముఁడు బలిష్ఠుఁడు

ఇందు రాముఁడు అనునది పురుషుని నామముబోధించు నామవాచకము.

బలిష్ఠుఁడు అనునది పురుషుని తెలుపు నామవాచకము యొక్క విశేషణము.

* 2. పురుషులను, వాని విశేషణములను దెలుపునవి మహద్వాచకములు లేక మహదర్థకములు.

ఈ క్రింది వానిని జూడుఁడు

సీత బలిష్ఠురాలు

ఇందు మొదటి పదమైన 'సీత" స్త్రీ నామమును బోధించు నామవాచకము.

రెండవ పదమైన "బలిష్ఠురాలు" అనునది స్త్రీని దెలుపు నామవాచకముయొక్క విశేషణము.

* 3. స్త్రీలను వారి విశేషణములను దెలుపు పదములు మహతీ వాచకములు లేక మహత్యర్థకములు.

ఈక్రింది పదములుజూడుఁడు

ఆవు ఎద్దు, కాకి, సింహము, కొండ, నది పుస్తకము. ఇందు ఆవు, ఎద్దు కాకి, సింహము అనునవి పశు పక్షి మృగాదులను తెలుపుచున్నవి.

పశు పక్షి మృగాదులను తిర్యక్కులందురు.

ఇందు గొండ సది పుస్తకము మొదలగునవి ప్రాణ ములేని వానిని గుఱించి తెలుపుచున్నవి.

ప్రాణము లేని వానిని జడము లందురు.

* 4. తిర్యక్కులను జడములను బోధించునవి అమహద్వాచకములు లేక అమహదర్థకములు

* 5. తిర్యక్కులయందు మగవైనను ఆడువైనను అమహద్వాచకములే యగును.

ఈ క్రిందివానిని జూడుఁడు బిడ్డ శిశువు

బిడ్డయనఁగా మగబిడ్డ కావచ్చు ఆడుబిడ్డ కావచ్చు శిశువనఁగా మగశిశువు కావచ్చు. ఆఁడు శిశువు కావచ్చు అనఁగా ఇట్టివి మహద్వాచకములు కావచ్చు; మహతీవాచక ములు కావచ్చును. అందుచే వీనిని ఉభయ వాచకములు అందురు. ఉభయ వాచకములు అనఁగా మహద్వాచకము మహతీవాచకము అను రెండువాచకము లందును ఉపయోగ పడునవి.

* 6. బిడ్డ శిశువు లోనగునవి ఉభయవాచకములు

ఈక్రింది మహద్వాచక మహతీవాచక రూపములను జూడుఁడు;

మహత్తు	మహతీ
దేవుఁడు	దేవి
బ్రాహ్మణుఁడు	బ్రాహ్మణి
విద్యార్థి	విద్యార్థిని
ఉపాధ్యాయుఁడు	ఉపాధ్యాయిని

* 7. కొన్నిమహద్వాచకములు అంతమందు భేదము నంది మహతీ వాచకము లగుచున్నవి.

ఈ క్రింది వానిని జూడుఁడు

మహత్తు	మహతి
అల్లుఁడు	కోడలు
వరుఁడు	వధువు
పిత	మాత
పురుషుఁడు	స్త్రీ

ఇందు మహద్వాచక పదములకును మహతీ వాచక పదములకును పూర్తిగా రూపభేదము కలదుగదా

* 8. కొన్ని మహద్వాచకములు పదభేదమునంది మహతీ వాచకము లగును

పరామర్శ

ప్రశ్నలు

1 స్త్రీ సమాసమున నేమి ?

2 తెలుఁగులో ప్రత్యయమునై ప్రత్యయము చేరదనుటకు దృష్టాంతము లిచ్చుచు వివరించునది

3 డు ము వు అను ప్రత్యయములు ఏయే ప్రత్యయములపై విధింపఁబడును ?

4 వాచకము అన నేమి?

5 వాచకభేదమున తెలుఁగుపదము లెన్ని విధములుగా విభాగింపఁబడియున్నవి ?

6 మహదర్థకమన నేమి ?

7. ఉభయవాచకమన నేమి ?

అభ్యాసము .

ఈక్రిందివానియందలి ప్రత్యయములను వాచకములను గుర్తించి అందలిమహతీ వాచకములు అంతమందలిభేదమునచే ఏర్పడుచున్నవో రూపభేదమునచే ఏర్పడుచున్నవో తెలుపునది

1 రాముడు సద్గుణవంతుడు
2 సీత గుణవతి
3 లక్ష్మణుడు రూపవంతుడు
4 శిశువులు రోదింతురు.

సాధకము

1 స్త్రీప్రత్యయములైన శబ్దములను రెంటిని వ్రాయునది
2 'డు'ము'వు' ప్రత్యయములను విధించుచు పదములువ్రాయుడు.
3 రెండు మహద్వాచకముల నుపయోగించుచు, రెండువాక్యములు వ్రాయునది
4 రెండుమహతీ వాచకముల నుపయోగించుచు, రెండువాక్యములు వ్రాయునది.
5 రెండు అమహద్వాచకముల నుపయోగించుచు రెండు వాక్యముల వ్రాయునది.

10 వ పాఠము

ఏడవ విభక్తి కము లు

ఈక్రింది వాక్యములను జాగ్రత్తగ పఠించిలింపుడు

1. మాయూరియందు తోటలు గలవు.
2 పుస్తకములన్నిటికొలుకు పెదకితిని
3. ఆ కుక్క గోతిలో పడినది.

మొదటి పదమునందు "ఊరియందు" అను పదము ఏవిభక్తియందున్నది ?

సప్తమీ విభక్తియందు.

ప్రకృతి ప్రత్యయములను విడదీయుడు

ఊరు + అందు; దీనిని మామూలుగా గలిపినచో ఊరునందు అను రూప మేర్పడును.

వాక్యమునందలి రూపము ఎట్లున్నది?

ఊరియందు అని యున్నది.

దీనిని బట్టి 'ఊరు' అనునది "ఊరి" అని మాఱి యుండవలయునని మన మూహింపవలసి యున్నది.

అట్లు మాఱునపుడు (ఊర్ + ఉ = ఊరు) రకారము మీఁది ఉకారమునకు (ఊర్ + ఇ = ఊరి) ఇకారము వచ్చినది.

ఈ 'ఇ' కారమును ఔపవిభక్తిక మందురు.

ఔపవిభక్తిక మనఁ నేమి? విభక్తి యనఁగా మనకు తెలియును. ఊరియందు అనునపుడు "అందు" అనునది సప్తమీ విభక్తి ప్రత్యయము కదా

ఆ విభక్తి ప్రత్యయమునకు సమీపమున ఆ విభక్తి ప్రత్యయమునకు సహాయముగా వచ్చు అక్షరము ఉపవిభక్తి యనఁబడును. ఉపవిభక్తిప్రత్యయము ఔపవిభక్తిక మనఁబడును ఇదట వచ్చిన ఉపవిభక్తి ప్రత్యయము "ఇ" కావున ఇది ఔపవిభక్తిక మనఁబడును.

* 1. 'ఇ అనునది ఔపవిభక్తికము.

ఇట్లే రెండవ వాక్యమును పరిశీలింపుడు.

ఇందు 'అన్నిటికొఱకు" అను దానిని గమనింపుడు.

ఇందు 'అన్ని' అనునది సర్వనామము.

'కొఱకు' అనునది చతుర్థీవిభక్తి ప్రత్యయము.

దాని సమీపముననే దానికి సహాయముగా వచ్చిన 'టి" అనునది ఔపవిభక్తికము.

* 2. 'టి అనునది ఔపవిభక్తికము.

ఇట్లే మూడవ వాక్యమును గూడ జాగ్రత్తగ పరిశీలింపుడు. ఇందు 'గోతికో" అను దానిని పరిశీలింపుడు. ఇది షష్ఠీవిభక్తియం దున్నది. దీని ప్రథమ గోయి" అని యుండును. మామూలుగా 'గోయికో" అని యుండవలసి యుండగా 'యి అనుదానికి తి ఆదేశముగావచ్చి గోతిలో అని అయినది. ఇట "తి" అనునదిఔపవిభక్తికము.

* 3. "తి" అనునది ఔపవిభక్తికము.

పై వివరణమునుబట్టి మన మీక్రింది విషయమును తెలిసికొంటిమి

* 4. నామ విభక్తులకు పూర్వమున సమీపమున వచ్చు "ఇ, టి, తి" అనునవి ఔపవిభక్తికములు.

* 5. విభక్తికి సాయముగా వచ్చునది ఉపవిభక్తి ఉపవిభక్తి యందు విధింపబడు ప్రత్యయములు ఔపవిభక్తికములు.

ఈ క్రింది వానిని జూడుడు:

1. ఊరు . ఊరిని. ఊరియందు

2. తొమ్మిది తొమ్మిదిటిని తొమ్మిదిటిచే తొమ్మిదిటికొఱకు.

3. నేయి : నేతిని. నేతికొఱకు, నేతియందు.

4 కొన్ని . కొన్నిటిని, కొన్నిటిచే.

* 6 ఔపవిభక్తికములు ద్వితీయాదులైన ఏకవచనములు పరంబగునపుడు వచ్చును.

* 7. ఔపవిభక్తికములు తఱుచుగా కొన్ని జడవాచక నామవాచకములకును, సర్వనామములకును చేఱును.

ఈ క్రింది వానిని జూడుఁడు.

కాలు కాలిని కాలికొఱకు, కాలియందు.

కోడలు కోడలిని, కోడలివలన కోడలియొక్క.

చెల్లెలు చెల్లెలిని, చెల్లెలిచే చెల్లెలికి, చెల్లెలియందు.

* 8 కాలు మొదలగు వానికి ఇ అనునది వచ్చును,

ఈ క్రింది వానిని జూడుఁడు.

అన్ని అన్నిటిని, అన్నిటికొఱకు, అన్నిటియందు.

కొన్ని కొన్నిటిని కొన్నిటివలన, కొన్నిటియొక్క.

* 9. అన్ని మొదలగువానికి టి అనునది ఆగమముగా వచ్చును

ఈ క్రింది వానిని జూడుఁడు

ఏరు · వీటిని, వీటియందు.

తాఁబేలు తాఁబేటిని తాఁబేటివలన తాఁబేటియొక్క.

గమనిక —ఆగమము ఉన్నయక్షరములకు ఇబ్బంది లేకుండ వచ్చి చేరుట (మిత్రునివంటిది)

* 10 "ఏరు మొదలగువానికి టి' అనునది ఆదేశముగా వచ్చును.

గమనిక ఆదేశమఁగాఉన్నయక్షరమును త్రోసివేసి దాని స్థానమున వచ్చుట (శత్రునివంటిది)

ఈ క్రింది వానిని జూడుఁడు

పగలు పగలిటిని (ఆగమము) పగటిని (ఆదేశము)

* 11 పగలు మొదలగువానికి 'టి' అనునది పర్యాయమున ఆగమముగా ఆదేశముగా నగు.

ఈ క్రింది వానిని జూడుడు

పగలిటిని —— పగలింటిని

కొన్నిటిని —— కొన్నింటిని

* 12 హ్రస్వముమీది "టి వర్ణమునకుముందు నింపుసున్న బహుళముగా నగ

ఈక్రిందివానిని జూడుడు

కన్న కంటిని కంటిచే కంటికొఱకు

విల్లు వింటిని, వింటితో వింటివలన వింటియందు.

ఇట్లు కన్ను అను పదముయొక్క మొదటిహ్రస్వమైన 'క అనుదానిమీద 'టి వర్ణకము రావలసి యున్నది.

అట్లే విల్లు అనుదానిమీదను రావలసి యున్నది.

"క వి" అనువానిని నుడి తొలి హ్రస్వములందురు.

* 13 నుడి తొలి హ్రస్వముల మీది "టి వర్ణకమునకు "ంటి" నిత్యముగా నగు.

ఈక్రిందివానిని జూడుడు

నూరు నూటిని, నూటిచే, నూటియందు ('టి వర్ణకము .

నూరు నూరిని, నూరిచే, నూరియందు ('ఇ వర్ణకము)

14. కొన్నిశబ్దంబులకు"ఇ,టి"వర్ణకంబులు పర్యాయంబుననగు.

ఈక్రింది పదములను జూడుడు

గోయి గోతులు గోతిని, గోతులను

నూయి నూతులు, నూతికొఱకు, నూతులకొఱకు

ఈ పదముల యందలి ద్వితీయవిభక్తిక సంబంధమైన విశేషమును గుర్తింపుడు.

1. "ఇ టి" వర్ణకంబులు ద్వితీయాద్యేకవచనంబులు పరంబగునపుడు వచ్చును.
2. "తి" వర్ణకంబు ప్రథమా బహువచనము నందును, ద్వితీయాద్యేక వచనములయందే గాక బహువచనము లందు వచ్చును.

*15. గోయి మొదలగు శబ్దములకు "తి" ప్రత్యయమువచ్చును

*16. "తి" అనునది ప్రథమా బహువచన మందును, ద్వితీయాది బహువచనముల యందును వచ్చుటవిశేషము.

పరామర్శ

ప్రశ్నలు

ద్వితీయవిభక్తికము లనగేమి? అది ఎన్ని? ఎవ్వి?
'ఇ' వర్ణకంబు ఏమే శబ్దములకు వచ్చును?
'టి' వర్ణకంబు ఏమే శబ్దములకు వచ్చును?
ఇవి ఏమే విభక్తులకు ఏవచనమున వచ్చును?
'తి' వర్ణకంబు ఏమే విభక్తులకు వచ్చును?
అది వచ్చునపుడు ఇతరము విశేషము లెవ్వి?

అభ్యాసము

ఈక్రింది వాక్యములలో ద్వితీయవిభక్తికములను గుర్తించి ఉన్నతో విశేషములను తెలుపునది.

1. వాళ్ళకి చెబ్బ తగిలినది.
2. ఏటినుండి నీవు వెళ్ళితివి?
3. మీ యూరికి మా యూరికి మధ్య పెద్దకొండగలదు.
4. ఆనూతిలో నీరు లేదు

5 వాటికి ఎదురుగా ఊగోతులేమి?

6 గోతులయందలి మొహగసీటియందు దోమలుచేరును.

7 వాటిద్వారా మలేరియా జ్వరము లోనకు జొచ్చి రక్తంటిని అనుభవింపవలసియుండును

సాధకము

1 బొపవిభక్తిక ఫ ప్రత్యయమును ఉపయోగించుము, రెండు వాక్యములు వ్రాయుడు.

2 బొపవిభక్తిక టి ప్రత్యయమును ఉపయోగించుము, రెండు వాక్యములు వ్రాయుడు

3 బొపవిభక్తిక టి" ప్రత్యయమును ఉపయోగించుము రెండు వాక్యములు వ్రాయుడు

11 వ పాఠము

సముచ్చయములు

ఈక్రిందివానిని చదువుడు;

రాముడును సీతయు అడవికి వెళ్ళిరి.

ఇందు రాముడును అను పదముయొక్క తుదినిం గల ను అనుదానిని గమనించునది.

సీతయు" అను పదముయొక్క తుదినిగల 'యు అనుదానిని గమనించునది.

రాముడును సీతయు అనగా రాముడు సీత ఇరువురు అనిభావము.

మనము ఆంగ్లభాషయందు Rama and Seetha అనునపుడు and అనుపదము ఎట్లు ఆరెంటిని కలుపుచున్నదో అట్లే రాముడును సీతయు అన్నపుడుగూడ 'ను' "యు అనునవి ఆరెండుపదములను కలుపుచున్నవి.

ఇట్లు కలుపవలసి వచ్చినపుడు కొందఱు విద్యార్థులు రాముఁడు మఱియు సీత అని వ్రాయుచుందురు. అది అసహ్యమైన వ్రాత. 'రాము డు మఱియు సీత' అను రీతిగా రెండుపదములను కలుపు సంప్రదాయము మన భాషలో లేదు. అట్టివేళల రాముఁడును సీతయు" అనియె వ్రాయ వలయును.

* 1. పదములను పరస్పరము కలుపుటకు నుపయుక్త మగునవి సముచ్చయము లనఁబడును.

* 2. "యు ను అనునెండును సముచ్చయములు.

ఈ క్రింది వానిని జూడుఁడు

రాముఁడును, లక్ష్మణుఁడును, కృష్ణుఁడును తిరుచున్నారు

రాముఁడు, లక్ష్మణుఁడు, కృష్ణుఁడు } ఇవి ఉకారాంతములు వీనిపై "ను" అను సముచ్చయము వచ్చుచున్నది.

* 3. ఉకారాంతముల మీఁద "ను" అను సముచ్చయము వచ్చును.

ఈ క్రింది వానిని జూడుఁడు.

సీతయు లక్ష్మియు వచ్చుచున్నారు.

ఆమెయు ఈమెయు పోవుచున్నారు.

సీత అకారాంతము, లక్ష్మి : ఇకారాంతము, ఆమె ఎకారాంతము } అకారాంతములమీఁదను ఇకారాంతములమీఁదను ఎకారాంతములమీఁదను 'యు' అను సముచ్చయము వచ్చు చున్నది.

* 4. ఉకారాంతములకంటె అన్యము లైన యున్నపదముల మీఁదను యు' అను సముచ్చయము వచ్చును.

ఈ క్రింది వానిని జదువుఁడు

1. (క) నీవుచదివితివి; కావున తప్పక (చ) జయమందఁ గలవు.
2. (క) నీవు మాయింటికి వచ్చితివి. కాఁబట్టి (చ) నేను మీయింటికి వత్తును.
3. (క) రాముఁడు డబ్బు కలవాఁడు. కనుక (చ) పార శాలా భవనమునకు గొప్ప విరాళ మొసఁగెను.
4. (క) రంగఁడు బుద్ధిమంతుఁడు. కాన (చ) ఎప్పుడు మెప్పునంద గల్గు చున్నాఁడు.

ఇందు మొదటి వాక్యమునందలి కావున' అనునదియు
రెండవ వాక్యమునందలి 'కాఁబట్టి అనునదియు
మూఁడవ వాక్యమునందలి 'కనుక అనునదియు
నాల్గవ వాక్యమునందలి 'కాన' అనునదియు
రెండు వాక్యములను కలుపుచున్నవి.
ప్రతివాక్యమునందలి "క-చ"భాగములును జూడుఁడు.

* 5. వాక్యములను గలుపుటకు కావున' మొదలగునవియు సముచ్చయములే యగును
* 6 సముచ్చయములు అవ్యయములే యగును.
* 7. సముచ్చయములయందును కొన్నికళలు, కొన్ని ద్రుత ప్రకృతికములుగా నుండును.

ప్రశ్నలు. పరామర్శ

సముచ్చయములు అనగేమి ?

పదములను గలుపు సముచ్చయము లెన్ని?
వాక్యములను గలుపు సముచ్చయము లెన్ని?
సముచ్చయములందలి గ్రుతప్రకృతికములను రెండిని దెలుపుపది

అభ్యాసము

ఈ క్రింది వాక్యములందలి సముచ్చయములను గుర్తింపుడు

1 సీతయు రాము డును లక్ష్మణు డు అడవులకు వెళ్ళిరి
2 నా పలకయు నీ పుస్తకమును బడిలో నే యున్నవి
3 నేను హైదరాబాదు వెళ్ళకయున్న కావున బడికి రాలేదు
4 రామునకు బాగుగా పరుగెత్తుట, కాబట్టి వానికి నాలుగు బహుమానములు వచ్చినవి.
5 మూటయు ముల్లెయు సరిచేసికొనుడు
6 ఆటయు పాటయు అవ్వకు

పూరించుట

కీలుగల చోట్లను సరియైన సముచ్చయములను వాడుడు

1 తట్ట—బుట్ట—సర్దుకొనుడు.
2 పుస్తకము—కలము—ఆట—వెళ్ళిపెట్టుము
3 పండు తినుటచే ఆరోగ్యము వృద్ధి చెందును కావున ప్రతి దినము రెండు పండ్లు తినుచుండుము

12 వ పారము

సంస్కృతము : సవర్ణదీర్ఘసంధి

ఇంతకు మున్ను మనము తెలుగు సంధిని గుఱించి చదివి యుంటిమి. తెలుగు సంధి యనగా నేమి?

ఈ క్రింది పదములను చూడుడు

రాముడు + అతడు = రాము డతడు.

ఇట తత్సమ పదమునకు తెలుగు పదమునకును తెలుగు వ్యాకరణ సూత్రము ప్రకారము తెలుగు సంధి జరిగినది.

హంస + ఏది = హంసయేది.

ఇట 'హంస అను తత్సమ పదమునకు "ఏ" అను తెలుఁగు పదమునకు తెలుఁగు వ్యాకరణ ప్రకారము (అకారసంధి) "య" అను ఆదేశము వచ్చినది.

అతఁడు + ఉండెను = అతఁడుండెను.

ఇచట దేశ్యపదములకు తెలుఁగు వ్యాకరణసూత్రము ననుసరించి సంధి జరిగినది.

* 1. తెలుఁగు విభక్తి ప్రత్యయములతోఁ గూడిన తత్సమ పదములు తద్భవ దేశ్య పదములు మొదలగు వానికి తెలుఁగు వ్యాకరణ సూత్రము ననుసరించి జరుగు సంధి తెలుఁగు సంధి.

ఈ క్రింది వానిని జూడుఁడు.

సీతా + అంగన = సీతాంగన.
దేవ + ఇంద్రుఁడు = దేవేంద్రుఁడు.
విద్యా + అర్థి = విద్యార్థి.
అమృత + అంజనము = అమృతాంజనము
గంగా + ఉదకము = గంగోదకము.

సీతా దేవా, విద్యా.అమృత గంగా ఆదులు కేవల సంస్కృత పదములు. ఇవి తెలుఁగు విభక్తి ప్రత్యయము లతోఁ జేరి తత్సమ రూపమును పొందునట్టివి. అంగన, ఇంద్రుఁడు, అర్థి అంజనము, ఉదకము ఇవి తత్సమపదములు.

* 2. కేవల సంస్కృత పదములకు సంస్కృత పదములతో సంస్కృత వ్యాకరణ సూత్రముల ననుసరించి జరుగు సంధి సంస్కృత సంధి.

సంస్కృతసంధి —సవర్ణ దీర్ఘము.

ఈ క్రింది వానిని జూడుఁడు

రాక్షస + అరి = రాక్షసారి (అ + అ = ఆ)
చంద్ర + అమల = చంద్రామల (అ + అ = ఆ)

*3. అకారమునకు అకారము పరంబగునపుడు ఆ రెంటికి మాఱుగా ఆ యచ్చుయొక్క దీర్ఘరూపము ఆదేశముగా వచ్చును.

ఈ క్రింద వానిని జూడుఁడు.

సీతా + అంగన = సీతాంగన (ఆ + అ = ఆ)
విద్యా + అర్థి = విద్యార్థి (అ + అ = ఆ)

*4. అకారమునకు అకారము పరంబగునపుడు ఆ రెంటికి మాఱుగా ఆ యచ్చుయొక్క దీర్ఘరూపము ఆదేశముగా వచ్చును.

ఈ క్రింది వానిని జూడుఁడు.

చంద్ర + ఆనన = చంద్రానన (అ + ఆ = ఆ)
శిష్ట + ఆచారము = శిష్టాచారము (అ + ఆ = ఆ)

*5 అకారమునకు ఆకారము పరంబగునపుడు ఆ రెంటికి మాఱుగా ఆ యచ్చుయొక్క దీర్ఘరూపము ఆదేశముగా వచ్చును.

ఈ క్రింది వానిని జూడుఁడు.

సీతా+ఆక్రందనము = సీతాక్రందనము (అ+ఆ=ఆ)
గంగా+ఆనందము = గంగానందము (ఆ+ఆ=ఆ)

*6 ఆకారమునకు అకారము పరంబగునపుడు ఆ రెంటికి

మాఱుగా ఆ యచ్చుయొక్క దీర్ఘరూపము ఆదేశ మగును.

గమనిక ఈ క్రింది విషయమును గమనింపుము. ఇపుడు మనము ఈ క్రింది విషయములను గ్రహించితిమి

1. అ + అ = ఆ 2 ఆ + అ = ఆ
3 అ + ఆ = ఆ 4 ఆ + ఆ = ఆ

* 7. ఇవి యన్నియు సవర్ణములు.

సవర్ణము లనఁగా సమానమైన అక్షరములు

హ్రస్వదీర్ఘభేదము తప్ప మఱెట్టి భేదము వీనియందు లేదు. హ్రస్వదీర్ఘ భేదము సవర్ణత్వమునకు ఎట్టిభంగము కలిగింపఁజాలదు. సవర్ణంబులు పరంబగునపుడు వానియొక్క దీర్ఘరూపము ఆదేశముగా వచ్చును.

ఈ క్రింది వానిని జూడుఁడు

కవి + ఇంద్రుఁడు = కవీంద్రుఁడు=(ఇ + ఇ = ఈ)
గిరి + ఇంద్రుఁడు = గిరీంద్రుఁడు=(ఇ + ఇ = ఈ)

* 8. ఇకారమునకు ఇకారము పరంబగునపుడు ఆరెంటికి మాఱుగా ఆ యచ్చుయొక్క దీర్ఘరూపము ఆదేశముగా వచ్చును.

ఈ క్రింది వానిని జూడుఁడు

గౌరీ+ఇంద్రుఁడు = గౌరీంద్రుఁడు (ఈ + ఇ = ఈ)
లక్ష్మీ+ఇష్టము = లక్ష్మీష్టము (ఈ + ఇ = ఈ)

* 9. ఈకారమునకు ఇకారము బరంబగునపుడు ఆరెంటికి మాఱుగా ఆయచ్చుయొక్క దీర్ఘరూపము ఆదేశము గావచ్చును.

ఈ క్రింది వానిని జూడుడు.

కవి + ఈశ్వరుడు = కవీశ్వరుడు (ఇ + ఈ = ఈ)

గిరి + ఈశ్వరుడు = గిరీశ్వరుడు (ఇ + ఈ = ఈ)

* 10. ఇకారమునకు ఈకారము పరంబగునపుడు ఆరెంటికి మాఱుగా ఆయచ్చుయొక్క దీర్ఘరూపము ఆదేశముగా వచ్చును.

ఈ క్రింది వానిని జూడుడు

గౌరీ + ఈప్సితము = గౌరీప్సితము (ఈ + ఈ = ఈ)

నదీ + ఈప్సితము = నదీప్సితము (ఈ + ఈ = ఈ)

* 11 ఈకారమునకు ఈకారము పరంబగునపుడు ఆరెంటికి మాఱుగా ఆయచ్చుయొక్క దీర్ఘరూపము ఆదేశముగా వచ్చును.

గమనిక 1. ఇ + ఇ = ఈ 2. ఈ + ఇ = ఈ

3. ఇ + ఈ = ఈ 4. ఈ + ఈ = ఈ

* 12. ఇవన్నియు సవర్ణములు. సవర్ణములు పరంబగునపుడు వానియొక్క దీర్ఘరూపము ఆదేశముగా వచ్చును.

ఈ క్రింది వానిని జూడుడు:

గురు + ఉదయము = గురూదయము (ఉ+ఉ=ఊ)

విష్ణు + ఉదరము = విష్ణూదరము (ఉ + ఉ=ఊ)

* 13. ఉకారమునకు ఉకారము పరంబగునపుడు ఆరెంటికి మాఱుగా ఆయచ్చుయొక్క దీర్ఘరూపముఆదేశముగా వచ్చును.

ఈ క్రింది వానిని జూడుడు:

వధూ + ఉత్తము = వధూత్తము (ఊ + ఉ = ఊ)

వధూ + ఉన్నతి=వధూన్నతి (ఊ + ఉ = ఊ)

* 14. ఊకారమునకు ఉకారము పరమగునపుడు ఆ రెంటికి మాఱుగా ఆ యచ్చుయొక్క దీర్ఘరూపము ఆదేశ మగును.

ధేను + ఊధస్యము = ధేనూధస్యము (ఉ+ఊ=ఊ)
శంభు + ఊరువు = శంభూరువు (ఉ+ఊ = ఊ)

* 15. ఉకారమునకు ఊకారము పరమగునపుడు ఆ రెంటికి మాఱుగా ఆ యచ్చుయొక్క దీర్ఘరూపము ఆదేశము మగును.

ఈక్రింది వానిని జూడుఁడు:

వధూ + ఊర్జితము = వధూర్జితము (ఊ + ఊ=ఊ)
వధూ + ఊరువు = వధూరువు (ఊ+ఊ=ఊ)

* 16. ఊకారమునకు ఊకారము పరంబగునపుడు ఆరెంటికి మారుగా ఆ యచ్చుయొక్క దీర్ఘరూప మాదేశ మగును.

ఈక్రింది వానిని జూడుఁడు.

పితృ+ ఋణము=పితౄణము. (ఋ+ఋ=ౠ)
మాతృ + ఋణము=మాతౄణము (ఋ+ఋ=ౠ)

* 17. ఋకారమునకు ఋకారము పరంబగునపుడు ఆ రెంటికి మాఱుగా ఆయచ్చుయొక్క దీర్ఘరూపమాదేశమగును.

గమనిక: ఋకారమునకు తెలుగుభాషయందు ఎక్కువ వాడుక లేదు. అందువలననే తక్కిన రూపము ఉదాహరింప బడలేదు.

* 18. అ ఇ ,ఉ ఋ ఌ వర్ణంబులకు సవియే క్రమముగా పరంబగునపుడు ఆ రెంటికి మాఱుగానాయచ్చులొక్క దీర్ఘరూప మాదేశముగా వచ్చును.

పరామర్శ

అభ్యాసము :

ఈ క్రింది వానియందలి పరస్పరసంధులను గుర్తింపుఁడు

1 రామానుజుఁడు వసంతఋతువ సంచరించుమండెను

2 రామాభసింహుఁడును సీతాంగనయు పర్ణశాలాంతర్భాగమున కథాదికములు చెప్పుకొనుచుండిరి

3. కృష్ణక్రమములయందు కుశాంగనము గలవు

4 కవీంద్రులు భూమీంద్రులు సుఖాసీనులై యుండిరి

5 గద్యోక్తములు శిష్యులకి బోధామృతము పరియింతురు

6 ఆకఫోజ్వల ముఖమున చూచితిరా?

13 వ పారము

తెలుగు సంధులు

అకార-ఉకార సంధుల సింహావలోకనము.

* 1 పూర్వస్వరమునకు పరస్వరమునకును పరస్వరము ఏకాదేశమగుట సంధి యనఁబడును.

ఈ క్రింది వానిని జూడుఁడు

రాముఁడు + అతఁడు = రాముఁడతఁడు.

ఇందు 'రాముఁడు' అను మొదటి పదమునందలి 'డ' కారము మీఁది 'ఉ' కారము పూర్వస్వరము.

అతఁడు అను రెండవ పదమునందలి మొదటి యక్షర మగు అకారము పరస్వరము.

ఉకారమునకు — అకారము రాఁగా .

రాముడ్ + అ + తఁడు = రాముఁ డతఁడు
అను సంధియైన రూపము సిద్ధించు చున్నది.

ఈ క్రింది వానిని జూడుఁడు.

ఆమె + ఉండెను = ఆమె యుండెను.
ఇచట పూర్వాచ్చు "ఎ" పరాచ్చు "ఉ"
పూర్వాచ్చు పరాచ్చు ఉండినను ఇట సంధి కాదు
అందుచే "య్" అనునది ఆగమముగా వచ్చి 'ఆమె
యుండెను' అనురూప మేర్పడుచున్నది

* 2. పూర్వాచ్చు పరాచ్చు ఉన్నంతమాత్రము చేతనే తప్పక సంధికార్యము జఱుగునని ఊహించుటకు వీలులేదు.

* 3. సంధికార్యము జఱుగుటకు నిమిత్తములైన పూర్వాచ్చు పరాచ్చు ఉండియు సంధి జఱుగ నప్పుడు "య్" అనునది ఆగమముగా వచ్చును.

అకారసంధి.

ఈ క్రింది వానిని జూడుఁడు :

మేన + అల్లుఁడు = { మేనల్లుఁడు (సంధి జఱిగినరూపము)
మేనయల్లుఁడు (సంధి జఱుగక 'య్' అనునది ఆగమముగావచ్చిన రూపము)

పుట్టిన + ఇల్లు = { పుట్టినిల్లు (సంధి జఱిగిన రూపము)
పుట్టినయిల్లు 'య్' అనునది ఆగమముగా వచ్చిన రూపము)

చూడక + ఏగెను = { చూడకేగెను (సంధి)
చూడక యేగెను ('య్' ఆగమము

సంధిజతిగి యొకరూపమును, సంధిజతుగక మతి యొక రూపమును వచ్చుచున్నని వైకల్పికసంధి యందురు

* 4 మేన మొదలగు పదములయందలి అకారమునకు సంధి వైకల్పికము.

ఈ క్రింది వానిని చూడుము

స్త్రీ వాచకము అమ్మ + ఇచ్చెను = అమ్మ యిచ్చెను (య్ ఆగమము)

తత్సమము . హంస + ఇది = హంసయిది (య్ ఆగమము)

సంబోధనము మిత్రమ + ఇటురమ్మ = మిత్రమ యిటురమ్మ (య్ ఆగమము)

* 5. స్త్రీ వాచక తత్సమ సంబోధనాంతముల అకారమునకు సంధి జతుగదు.

ఈ క్రింది వానిని చూడుము

సోమ + అన్న = సోమన్న (సంధి జతిగినది)

రామ + అమ్మ = రామమ్మ (సంధి జతిగినది)

రంగ + అప్ప = రంగప్ప (సంధి జతిగినది)

చింత + ఆకు = చింతాకు (సంధి జతిగినది)

ఇందలి అన్న, అమ్మ అప్ప మొదలగునవి శ్లేష్మార్థకంబులు.

* 6. నామంబుల తుది అకారమునకు (1) శ్లేష్మార్థకంబులగు అన్న మొదలగునవియు, (2) ఆకు అనునదియు పరం బగునపుడు సంధి నిత్యము.

ఈక్రింది వానిని జూడుఁడు

ఒక + ఒక = ఒకానొక.

ఈసంధియందు ఒక విచిత్ర విషయము జఱిగినది.

"ఒక + ఒక" అనునపుడు సంధి జరుగుచో "ఒకొక" అను రూప ముండును. సంధి జఱుగనిచో "ఒకయొక"యను రూప ముండవలయును. అంతియెగాని "ఒకానొక" అను రూపము (దీర్ఘముతో, నకారముతో)వర్ణముల విచిత్రము. అనఁగా నిట చెప్పఁబడిన విషయముకంటె అన్యవిషయము వచ్చినది.

* 7. అకారసంధి సందర్భముగ "ఒకానొక" అను ప్రయోగ మున అన్యవిషయము వచ్చినది.

ఈ క్రింది విషయములను గుర్తింపుఁడు

ఇపుడు మనము అకారసంధి నాల్గు విధములుగా నున్నదని గ్రహించితిమి.

1. "మేన" మొదలగు శబ్దములయందు వైకల్పికము.
2. "అమ్మ" మొదలగు శబ్దములయందు అప్రవృత్తి.
3. 'రామ' ఆదులగు శబ్దములయందు ప్రవృత్తి.
4. "ఒకానొక' మొదలగు శబ్దములయందు అన్యము.

ఇట్లు నాలుగు విధములుగా జఱుగు సంధిని బహుళసంధి యందురు.

1. ఒకచో ప్రవృత్తియు (సంధి జఱుగుట)
2. ఒకచో అప్రవృత్తియు (సంధి జఱుగకుండుట)
3. ఒకచో వికల్పము (సంధిజఱిగియొకరూపము జఱు గక మఱియొక రూపము)

4. ఒకచో అన్యము (చెప్పబడినదానికంటె ఇతరము) వచ్చుటయు బహుళ (గహణ లక్షణము.

* 8. అకారమునకు సంధి బహుళము.

ఉకార సంధి.

1. రాముఁడు + అచట = రాముఁ డచట.
2. రాముఁడు + ఇతఁడు = రాముఁ డితఁడు.
3. ఎవఁడు + ఉండెను = ఎవఁడుండెను.
4. వాఁడు + ఎవఁడు = వాఁడెవఁడు.
5. రాముఁడు + ఒకఁడు = రాముఁడొకఁడు.

ఈ అయిదు ఉదాహరణములందును పూర్వాచ్చులు ఉకారములు. కావున ఇవి ఉకారసంధులు. పూర్వపదము లన్నియు (ప్రథమావిభక్త్యంతము లున్నవి. ఇంపుఉకారమునకు సంధి నిత్యముగా జఱిగినది.

* 9 ఉకారమునకు సంధి నిత్యము.

ఈ క్రింది వానిని జూడుఁడు:

1. నన్నున్ + అడిగెన్ = నన్నడిగె (సంధిజఱిగినరూపము)
నన్నడిగె (సంధికానిరూపము)
2. నాకొఱకున్ + ఇచ్చె = నాకొఱకిచ్చె (సంధిజఱిగినరూపము)
(నాకొఱకునిచ్చె సంధిజఱుగనిరూపము)
3. నాకున్ + ఆదరువు = నాకాదరువు (సంధిజరిగినరూపము)
నాకు నాదరువు (సంధిజఱుగని రూపము)
4. వనమందున్ + ఉండెను = వనమందుండెను (సంధి జఱిగిన రూపము)
వనమందు నుండెను (సంధి జఱుగనిరూపము)

5. ఇందుఁ+అనియె = ఇందనియె (సంధి జఱిగినరూపము)
ఇందుననియె (సంధి జఱుగని రూపము)

6. ఎందుఁ+ఉండెను = ఎందుండెను (సంధిజఱిగినరూపము)
ఎందునుండెను (సంధిజఱుగని రూపము)

7 చూచుచుఁ+వేగెను=చూచుచేగెను (సంధిజఱిగినరూపము
చూచుచు నేగెను (సంధిజఱుగనిరూపము)

ఇందు మొదటి దృష్టాంతము ద్వితీయావిభక్తి ఉకారమునకును రెండవ దృష్టాంతము చతుర్థీవిభక్తి ఉకారమునకును మూఁడవది షష్ఠీవిభక్తి ఉకారమునకును నాల్గవది సప్తమీవిభక్తి ఉకారమునకును అయిదవదియు ఆఱవదియు దాదాపుగా సప్తమీవిభక్తి ప్రతిరూపముగా నున్న వాని ఉకారమునకును సంబంధించి యున్నవి. వీని నన్నింటిని ప్రథమేతర విభక్తులయందలి ఉకారముల సంధియని చెప్పవచ్చును వీనికి సంధి వైకల్పికముగా జఱిగినది.

గమనిక నన్నుఁ, నాకొఱకుఁ, నాకుఁ, నాయందుఁ, ఇందుఁ, ఎందుఁ అనునవి ద్రుతాంతములు వీనికిపూర్వాచ్చు ఉండుటకు వీలులేదు ఇట సంధికార్యము ఎట్లుప్రవర్తించినది? అను సందేహము కలుగవచ్చును. ఇట సంధి జఱుగునపుడు ద్రుతము లోపించి. పూర్వాచ్చు మిగులునని మనముభావింప వలయును. సంధి జఱుగని యపుడు ద్రుతము లోపింపదు. అందువలన పరమైనయచ్చు ద్రుతముమీఁద నిల్చియుండును.

*10 ప్రథమేతర విభక్తి ఉకారమునకును, శత్రర్థక 'చు' వర్ణకముసందలి ఉకారమునకును సంధి వైకల్పికము.

పరామర్శ

ప్రశ్నలు

"య్ అను నాగమము ఎపుడు వచ్చును ?

రామఁడు + పోయెను అనునపుడు సంధిజఱుగునా ? ఎందువలన ?

"ఆకారసంధి బహుళము" అన నేమియో స్పష్టముగ వివరింపుము.

ప్రథమేతర విభక్తులయందలి ఉకారమునకు సంధి ఎట్లు జఱుగును ?

ఎట్టి ఉకారమునకు సంధి నిత్యము ?

అభ్యాసము.

ఈ క్రిందివాని యందలి ఆకార-ఉకార సంధులనుగుర్తించి అవి ఆకారసంధిలో ఏవిభాగమునకు చెందినవో ఉకార సంధిలో ఏవిభాగము నకు చెందినవో తెలుపుము

1 రామన్న వన్నచటికి రమ్మని చెప్పినాఁడు

2 పేదిత్తుఁడు నాయందాదరము చూపుటలేదు

3 రంగఁడటువచ్చి లెక్క లన్నింటిని జేయును

4 రామఁడు చూచు చూరక యున్నాఁడు

5 సీత పుట్టి నింటికి పోయి, నాతఁజేసి తెచ్చికది ?

6 "నాకేమి' యని యెవరును గర్వింపరాదు.

సాధకము.

ఈ క్రిందివాని యందలి సంధులు కలిపి వ్రాయుఁడు

పుట్టిన + ఇంటికి;	మెట్టిన + ఇంటికి
నిన్నున్ + ఆడిగె;	వీరున్ + ఇచ్చెను
అమ్మ + ఏది ?	వాంస + ఇదిగో
ఎందున్ + ఉంటివి ?	పోవుచున్ + అనియున్

14 వ పాఠము

సంధి . ఇకారము

నామవాచకములు

ఈ క్రిందివానిని జూడుఁడు.

సరోజని + అమ్మ = సరోజనమ్మ
పిచ్చి + అక్క = పిచ్చక్క
దాసరి + అయ్య = దాసరయ్య

* 1 ఇకారాంత నామంబులకు శ్రేష్ఠార్థకంబులగు అన్న మొదలగునవి పరంబగునపుడు సంధి యగు.

ఈ క్రిందివానిని జూడుఁడు

• మ. పురుష వచ్చితివి + ఇపుడు = వచ్చితివిపుడు.
మ. పురుష. పోతివి + అటకు = పోతివటకు

* 2. మధ్యమపురుషము ఇకారముసకు' అచ్చు పరంబగునపుడు సంధి నిత్యము.

ఈ క్రిందివానిని జూడుఁడు.

స్త్రీ. పు వచ్చిరి + అటకు = వచ్చిరటకు, వచ్చిరి యటకు.
ఉ పు వచ్చితిమి + ఇపుడు = వచ్చితిమిపుడు వచ్చితిమియిపుడు.

* 3. ప్రథమ పురుషములయు, ఉత్తమ పురుషములయు ఇకారమునకు సంధి వైకల్పికము.

ఈ క్రిందివానిని జూడుఁడు

వచ్చి + ఇచ్చెను = వచ్చి యిచ్చెను. (క్త్వార్థకము)
చేసి + అడిగెను = చేసియడిగెను. (")
పోయి + ఉండెను = పోయియుండెను. ")

సంధి - ఇకారము

* 1. క్త్వార్థకంబైన ఇకారమునకు సంధి లేదు.
ఏమి మొదలగునవి వాని సంధి.

ఈ క్రిందివానిని చూడుడు

ఏమి + అడిగె = ఏమడిగె, ఏమియడిగె
అది + ఏమి = అదేమి అదియేమి
అవి + ఏల = అవేల, అవియేల
ఇది + ఏమి = ఇదేమి, ఇదియేమి
ఇవి + ఏల = ఇవేల ఇవియేల
ఏది + ఉండెను = ఏమండెను ఏది యుండెను
ఏది + అనియె = ఏదనియె, ఏదియనియె
ఏవి + ఉన్నవి = ఏవున్నవి, ఏవియున్నవి
మతి + ఏమి = మతేమి, మతియేమి

షష్ఠీ విభక్తి 'కి' ప్రత్యయము
- రామునికి + ఇచ్చె = రామునికిచ్చె, రామునికినిచ్చె
- వానికి + ఏమి = వానికేమి, వానికినేమి

* 5. ఏమి మొదలగువాని ఇకారమునకును, షష్ఠీ 'కి' ప్రత్యయ మందలి ఇకారమునకును సంధి వైకల్పికము.

పరామర్శ

ప్రశ్నలు.

ఏమి మొదలగు వానిని తెలుపుడు

ఏమి మొదలగువాని ఇకారమునకు సంధి ఎట్లు జరుగునో దృష్టాంతము లిచ్చుచు వివరింపుడు.

క్త్వార్థకంబైన ఇకారమునకు సంధి యగునా ? కాదా ? దృష్టాంతము లిచ్చుచు వివరించుడు

ప్రథమపురుష క్రియలయందలి ఇకారమునకు సంధి ఎట్లుజరుగును ?

అభ్యాసము

ఈ క్రింది వానియందలి ఇకారసంధులను గుర్తించి అవి ఏ తెగకు సంధులో తెలుపుము

1 రామునికిపుడు ఆరోగ్యముగా నున్నదా ?
2. మే మిచటి కిట్లువచ్చి ఏమిచేసితిమని వారితో చెప్పుదుము
3 మీరు ఇచ్చితిరని వారికిపుడే చెప్పెదను
4 ఆది యట్లయినదిగదా ? మఱెట్లు కాగలదు ?
5 పిల్లమ్మ ఇపుడువచ్చి యెపుడు పోయినది ?

సాధకము :

1 ఏమి చెందలను వాని ఇ కారమునకు జఱుగు సంధులు నిర్ణయించినిర్వాయుఁడు.
మధ్యమ పురుష క్రియల ఇ కారమునకు సంధి నిర్ణయము, అను దానిని దృష్టాంతములతో వివరించుము
3 'కిన్' (షష్ఠి) ఇకారమునకు సంధి ఎట్లు జరుగునో తెలుపుచు దృష్టాంతము లిచ్చుము

15 వ పారము

త్రికసంధి

ఈ క్రింది వానిని జూడుఁడు •

ఆ బాలుఁడు. ఈ పుస్తకము, ఏకలము.

ఇందలి 'ఆ, ఈ, ఏ' అను నవి విశేషణములు. ఇవి అసలు సర్వనామములు అయ్యును తఱుచుగా విశేషణములగుచుండును.

*1. ఆ, ఈ, ఏ అను మూఁటిని త్రికమందురు

ఈ క్రింది వానిని జూడుఁడు :

1. ఆ బాలుఁడు, 2. ఈ పుస్తకము, 3. ఏకలము.

మొదటి దానియందు 'ఆ + బాలుఁడు' అను రెండు శబ్దములు కలవు.

రెండవ దానియందు 'ఈ + పుస్తకము' అను రెండు శబ్దములు కలవు.

మూఁడవ దానియందు 'ఏ + కలము' అను రెండు శబ్దములు కలవు. ఈ రూపములు సంధివశమున మఱియొక రీతిగా మారును.

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనింపుఁడు

అబ్బాలుఁడు ఇస్పుస్తకము, ఎక్కలము.

ఈ మూఁడును సంధి జఱిగినప్పటి రూపములు జాగ్రత్తగా గమనించి సంధి జరుగునపుడు ఏఁట్టిమార్పులు జరిగినవో తెలుపుఁడు.

1. మొదటిమార్పు : మొదటిదానియందు 'ఆ' అనునది 'అ' అయినది అనఁగా త్రికదీర్ఘమునకు హ్రస్వము వచ్చినది. రెండవ దానియందలి 'ఈ' అనునది 'ఇ' అయినది అనఁగా త్రికదీర్ఘమునకు హ్రస్వము వచ్చినది.

మూఁడవ దానియందు 'ఏ' అనునది 'ఎ' అయినది. అనఁగా త్రికదీర్ఘమునకు హ్రస్వము వచ్చినది.

2. రెండవమార్పు త్రికమునకు పరంబైన హల్లునకు ద్విత్వము వచ్చినది. ద్విత్వ మనఁనేమి ?

ఈ క్రిందివానిని జూడుఁడు:

క్క (క్ + క)	ట్ట (ట్ + ట	చ్చ (చ్ + చ)	మ్మ (మ్ + మ)

వీనియందు హల్లుపై మఱల అదియే హల్లు చేరినదిగదా

* 2. హల్లుపై మఱల అదియే హల్లుచేరుట ద్విత్వము. ఈ క్రింది వానిని జూడుఁడు

ర్క (ర్ + క)	క్ర (క్ + ర)	చ్య (చ్ + య)	స్త్ర (స్ + త్ + ర)

వీనియందు హల్లుపై మఱియొక హల్లు చేరినది

* 3. హల్లుపై వేఱుహల్లు చేరుట సంయుక్తము. ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనింపుఁడు

1 అ + బాలుఁడు
2. ఈ + పుస్తకము
3. ఏ + కలము

} ఇట త్రికమునకు అసంయుక్తమైనహల్లు పరమైనది.

సంయుక్తముకానిది అసంయుక్తము. అసంయుక్తమనఁగా వేఱొక హల్లుతో కూడియుండని హల్లు.

* 4. అసంయుక్తములైన కొన్ని హల్లులు పరంబగునపుడు

(1) త్రికదీర్ఘంబునకు హ్రస్వంబును (2) మిగిలినహల్లునకు ద్విత్వమునగు నదియే త్రికసంధి.

ఈ క్రిందివానిని జూడుఁడు.

అ + మరాయి, అ + శకటము, ఈ + సరము
ఏ + హాయము, ఈ + రథము.

ఇందు హ్రస్వద్విత్వములు రావు అందువలననే 4 వ సూత్రమున "కొన్నిహల్లులు పరంబగునప్పుడు" అని చెప్పఁబడినది

* 5. త్రికమునకు ఊష్మశేషంబులు పరంబగునపుడు హ్రస్వ ద్విత్వములు రావు.

ప్రశ్నలు :

త్రిక మన కేమి? త్రికమునకు అసంయుక్తమైన మాట్లు పరంబగు నపుడు ఏమే మార్పులు జరుగును? త్రికసంధి యనగేమి? దృష్టాంతము లిచ్చుచు వివరించుమది

అభ్యాసము

ఈ క్రిందివాని యందలి త్రికసంధులను గుర్తించి మార్పులుగా వచ్చిన వ్యాకరణాంశములను వ్రాయించుమది

1 ఆ చెట్టు పైరెండు పక్షులున్నవి
2 అమ్మనాగ్రంథము నీకెవరు ఇచ్చినారు,
3 ఇప్పలకను పీఠాట్టునందు కొంటివి
4 ఇక్కన్నియ చక్కగా చదువుకొన్నది.
5 అక్కడి వ్రాసిన గ్రంథము లెవ్వి?

సాధకము

ఒక్కొక్క వాక్యమున ఒక్కొక్క త్రికసంధిని ఉపయోగించుచు మూడు వాక్యములు వ్రాయుడు:

16 వ పారము

సంధి, గ స డ ద వాదేశము

మన మింతకు ముందు పరుష సరళములను గూర్చి చదివియుంటిమి గదా

* 1. క, చ, చ్, ట, త, ప అను నాఱును పరుషములు.

* 2. గ, జ, జ్, డ, ద, బ అను నాఱును సరళములు.

ఈ క్రిందివానిని జూడుము :

గ, స, డ, ద, వ

ఇవి సరళములు గావుగదా ఇవి సరళముల వలెనె మృదువైన ఉచ్చారణము గలవి చాలభాగము సరళము లను బోలి యున్నవి.

ఇవి మృదువైన ఉచ్చారణము కలిగి యున్నవి. కాన పరుషమైన ఉచ్చారణముగల పరుషములకు బదులుగా తలు చుగా వాడఁబడు చుండును.

ఈ క్రింది వానిని జూడుఁడు

1. బాలుఁడు + కాంచెను. { బాలుఁడు కాంచెను / బాలుఁడు గాంచెను
2. రాముఁడు + చనియె { రాముఁడు చనియె / రాముఁడు సనియె
3 వాఁడు + టక్కరి { వాఁడు టక్కరి / వాఁడు డక్కరి
4. రంగఁడు + తరిమెను { రంగఁడు తరిమెను / రంగఁడు దరిమెను
5. చెట్టు + పడియె { చెట్టు పడియె / చెట్టు వడియె

ఇందుఁగల బాలుఁడు, రాముఁడు లోనగు మొదటి పదములన్నియు ప్రథమావిభక్తి యందున్నవి. కాంచెను, చనియె లోనగు రెండు పదముల మొదటియక్షరములు పరుషములు. ఆ పరుషములకు బదులుగా ఏయక్షరములు వచ్చినవో తెలుపుఁడు.

"గ స డ ద వ" అను నక్షరములు వచ్చినవి. ఇట్టి దానినే గ స డ ద వాదేశ మందురు.

* 3. ప్రథమ మీఁది పరుషములకు 'గ స డ ద వ' అను నవి యథాక్రమముగా వైకల్పికముగా నగు.

ఈ క్రింది వానిని జూడుఁడు.

వాఁడు + కరినుఁడు = వాఁడు కరినుఁడు
వీఁడు + చక్రపాణి = వీఁడు చక్రపాణి
అది + టంకృతి = అది టంకృతి
అది + తథ్యము = అది తథ్యము
ఇది + పథ్యము = ఇది పథ్యము

ఈ యుదాహరణములయందు గ స డ ద వాదేశము లేదుగదా.

ఇచట ప్రథమమీది "క చ ట త ప"లుతర్వమపదముల యందలి మొదటి యక్షరములు. వానికి "గసడదవ" అను నవి ఆదేశముగా రావు.

* 4. తెలుఁగు పదము మీఁది సాంస్కృతిక పరుషములకు "గ స డ ద వ" లు రావు.

ఈ క్రిందివానిని జూడుఁడు.

అపుడు + చనియె { అపుడు చనియె / అపుడు సనియె
ఇపుడు + కనియె { ఇపుడు కనియె / ఇపుడు గనియె
ఎపుడు + పోయె { ఎపుడు పోయె / ఎపుడు వోయె

అపుడు ఇపుడు, ఎపుడు అనునవి విభక్త్యంత ప్రతిరూపకములైన అవ్యయములు.

* 5. విభక్త్యంత ప్రతిరూపకములైన యవ్యయముల మీఁద గ స డ ద వాదేశకార్యము వైకల్పికముగా జఱుగును.

ఈ క్రిందివానిని జూడుఁడు

వత్తురు + పోదురు { వత్తురు పోదురు / వచ్చురు పోదురు
రారు + కదా { రారు కదా / రారు గదా

* 6 కళలగు నొన్ని క్రియాపదముల మీఁద గ స డ ద వా దేశ కార్యము వైకల్పికముగా జఱుగును.

ప రా మ ర్శ

ప్రశ్నలు.

గ స డ ద వాదేశము అనఁబేమి?
పరోక్షమునకును గ స డ ద లకును గల భేదమేమి?
గ స డ ద లు కొనికి ఆదేశముగా వచ్చును?
అట్లు వచ్చుటకు కారణ మేమైయుండును?

అభ్యాసము

ఈ క్రిందివాని యందలి గ స డ ద వాదేశకార్యములను గుర్తించి విశేషములను దెలుపుము

1 చెప్పుపడగలే పుట్టపగిలి పాము పైటకు వచ్చినది.
2 కౌరవులు చనిన యనంతరము పాండవులు వచ్చిరి.
3 శ్రీకృష్ణుని పాండవులు గనిరి
3 పాండవులు ద్వారకనుండి ఎపుడు వచ్చిరి?

4 పాండవులు ద్వారకకు వస్తుట పోవుట
5 శ్రీకృష్ణుఁడు చెప్పినది దప్పనిసరిగా జఱుగును

సాధకము

1 ప్రథమము మీఁద జఱుగు గసడదవాదేశము కార్యములు అయిదింటిని వ్రాయుఁడు
2 అవ్యయముల మీఁద జఱుగు గసడదవాదేశ కార్యము లను మూఁటిని వ్రాయుఁడు
3 క్రియాపదముల మీఁద జఱుగు గసడదవాదేశ కార్యము లను రెంటిని వ్రాయుఁడు

17 వ పారము

సమాసములు

ఈ క్రింది వానిని జూడుఁడు.

బాలుఁడు, పుస్తకము.

ఇవి రెండును విడి పదములు. వీనికి సంబంధము కలుప వలయునన్న "బాలుని పుస్తము" అనవచ్చును. బాలుని పుస్తకము అనఁగా బాలునియొక్క పుస్తకము అనియర్థము. ఇందు "యొక్క" అను నర్థము నిచ్చు శక్తి బాలశబ్దమునకు గాని పుస్తక శబ్దమునకుగాని లేదు. అవి వేఱుగా నుండు నపుడు బాల శబ్దమునకు బాలుఁడనియే యర్థము. పుస్తక శబ్దమునకు పుస్తక మనియే యర్థము. కాని ఆ పదములు రెండును కలియు (సమీపించు) నపుడు బాలశబ్దమునకు "బాలునియొక్క" అను నర్థము కలిగినది. అట్టి అర్థమును కలిగించు పదముల సంబంధమును సమాసమందురు. సమాస మున "యొక్క" లోనగు విభక్తులు లోపించి యుండును.

* 1. పదముల సంబంధమును దెలుపునట్టి విభక్తులు మొద లగునవి లోపించుట సమాస మనఁబడును.

ఈ క్రింది వానిని జూడుఁడు.

రామ పుస్తకము.

ఇందు "రామ పుస్తకము" అను రెండు శబ్దములు గలవు. ఇందు మొదటిది యగు 'రామ అనునది కేవల సంస్కృత పదము. రెండవ పదమగు పుస్తకము అనునది తత్సమపదము. అఁడగా "ము" అను ప్రథమావిభక్తి ప్రత్యయము దానిమీఁద చేరినది.

* 2. తెలుఁగు విభక్తి ప్రత్యయము చేరని సంస్కృత శబ్దమును కేవల సంస్కృత శబ్దమందురు
* 3. తెలుఁగు విభక్తి ప్రత్యయము చేరిన సంస్కృత శబ్దమును తత్సమ మందురు.
* 4. కేవల సంస్కృత శబ్దముతో తత్సమ శబ్దము సమసింపఁ గలదు.

పరామర్శ

ప్రశ్న :

సమాస మనఁబేమి ? దృష్టాంతము లిచ్చుచు వివరించుమది

అభ్యాసము :

ఈక్రిందివానియందలి సమాసములను గుర్తించుమది

1 రాముఁడు దశరథ కుమారుఁడు.
2 రంగఁడు చెట్టు కొమ్మపై నున్నాఁడు
3 నేను కొలఁత గట్టుపై కూర్చుందును
4 కాళామృగమును జూచితివా ?
5 నీవు హిమాలయ శిఖరమును దర్శించితివా ?

పూరించుట.

గీతలు గలచోట్లను తరియగు సమాసములువాడి పూర్తిచేయుఁడు

1 అది — — — —

2. నీవు — — — —

3. — — .... కాకు గతి

సాధకము :

ఒక్కొక్క దానిలో ఒక్కొక్క సమాసము నుపయోగించుచు మూఁడు వాక్యములు వ్రాయుఁడు

18 వ పారము

సమాసములు : సాంస్కృతిక - ఆచ్చిక - మిశ్రములు

ఈక్రింది వానిని జూడుఁడు :

రామగృహము (రామునియొక్క గృహము)

నిర్మల జలము (నిర్మలమైన జలము)

ఈ సమాసముల యందలి పూర్వ (మొదటి)పదములు కేవల సంస్కృతములు; ఉత్తర (తరువాతి) పదములు తత్సమ పదములు. ఇందు సమసించు రెండు పదములును సంస్కృత పదములనియే చెప్పనగు.

* 4. సంస్కృత పదములచే నేర్పడునవి సిద్ధసమాసములనఁ బడును.

ఈక్రింది వానిని జూడుఁడు ;

రాముని గృహము.

నిర్మలపు జలము

ఈ సమాసముల యందలి పూర్వ-ఉత్తర-పదములు రెండును తత్సమ పదములు. అనఁగా సమాసము నందలి

*2. సమాసము నందలి పూర్వపదమునకు ఏవిభక్త్యర్థ మును చెప్పికొందుమో ఆసమాసము ఆవిభక్తికి చెందిన తత్పురుష మనబడును.

ఈ క్రింది వానిని జూడుఁడు

1 ఈప్రాంతముల దొంగభయము జాస్తిగా నున్నది.
2 మాట నేర్పరి ఎచటనేని జయమందఁగలఁడు.
3. బాలుని పుస్తకము చిరిగినది.

ఇందలి దొంగభయము మాటనేర్పరి, బాలునిపుస్తకము అనునవి తత్పురుష సమాసములు గదా

ఈ సమాసముల యందలి ఉత్తర పదములన్నియు క్రియతో నన్వయించు చుండును. పై వాక్యములను జాగ్రత్తగ గమనించి చూచినచో ఈవిషయము స్పష్టపడును.

*3. తత్పురుషములయందు ఉత్తరపదము క్రియతో నన్వయించు చుండును.

ఈ క్రింది వానిని జూడుఁడు

	పూర్వ	ఉత్తర	
1.	దొంగ	భయము	మిశ్రము
2.	రాముని	యిల్లు	మిశ్రము
3	దేవ	పూజ	సాంస్కృతికము (సిద్ధము)
4.	మాట	నేర్పరి	ఆచ్చికము
5.	రాముని	బాణము	సాంస్కృతికము (సాధ్యము)

ఇందు మొదటి సమాసమున పూర్వపదముఁ దొంగ అనునది ఆచ్చికపదము. ఉత్తరపదము భయము అనునది తత్సమ పదము. కావున ఇది మిశ్రసమాసము.

రెండవ సమాసమున పూర్వపదము "రామునిఁ" అనునది తత్సమ పదము. ఉత్తర పదమైన 'ఇల్లు అనునది ఆచ్చిక పదము. కావున ఇది మిశ్రసమాసము

మూఁడవ సమాసమున పూర్వపదమగు దేవ అనునది తత్సమ పదము. ఉత్తరపదమగు 'పూజ అనునది తత్సమ పదము. కావున ఇది సాంస్కృతిక సమాసము (సిద్ధము)

నాల్గవ సమాసమున పూర్వపదమైన "మాట" అనునది ఆచ్చికపదము. ఉత్తరపదమైన నేర్పరి అనునది ఆచ్చిక పదము. కావున ఇది ఆచ్చికసమాసము.

అయిదవ సమాసమున పూర్వపదమైన రాముని అనునది తత్సమపదము. ఉత్తరపదమైన బాణము తత్సమము. కావున ఇది సాంస్కృతికసమాసము. (సాధ్యము)

* 4 తత్పురుషములు కొన్ని సాంస్కృతికములు గాను, కొన్ని ఆచ్చికములు గాను కొన్ని మిశ్రములుగాను ఉండును.

ఈ క్రింది వానిని జూడుఁడు

సమాసము	విగ్రహము
బాలుని పుస్తకము	బాలునియొక్క పుస్తకము
దొంగభయము	దొంగవలన భయము

ఈ రూపములు సమాసమునొక్క అర్థమునుపూర్తిగ తెలుపు చున్నవి.

గమనిక : ద్వితీయ తద్భవపదములు ఆచ్చికము లుగదా పై సమాసములందు మనము జాగ్రత్తగా గమనించినచో తత్సమ పదముతో ఆచ్చిక పదమునకును, ఆచ్చికపదముతో తత్సమ పదమునకును సమాస మేర్పడు చున్నది అని మనము గ్రహింపగలము.

* 8. తత్సమపదముతో ఆచ్చిక పదముతో నేర్పడునది మిశ్రసమాస మనఁబడును.

పై వివరణమును బట్టి మనమీ క్రింద విషయములు గ్రహించితిమి.

* 9. సమాసములు మూఁడు విధములు.

సాంస్కృతికము, ఆచ్చికము, మిశ్రము అని.

* 10. సాంస్కృతికము రెండు విధములు.

సిద్ధము, సాధ్యము అని.

పరామర్శ

ప్రశ్నలు :

సమాస మెన్నివిధములు ? అవియెవ్వి ?
సాధ్యసమాస మెన్నివిధములు ? అవియెవ్వి ?
సిద్ధసమాసమునకు రెండు దృష్టాంతము లిచ్చువది
సాధ్యసమాసమునకు రెండు దృష్టాంతము లిచ్చువది.
ఆచ్చికసమాసమనఁబేమి ? రెండు దృష్టాంతము లిచ్చువది
మిశ్రసమాస మనఁబేమి ? రెండు దృష్టాంతము లిచ్చువది.

అభ్యాసము :

ఈ క్రిందివానియందలి సిద్ధ సాధ్య ఆచ్చిక, మిశ్రసమాసములను నిర్ణయించువది.

1 వానుని పుస్తకమున కృష్ణ గోపాలుఁడు దొంగిలించిరి

2 ఈ వృక్షశాఖలు అంత్యత తీర్చములు.
3. ఈవరక్కని తోటలో పుష్పఫలములు ఎక్కువగా నున్నవి.
4 నిర్మల జలము, పరిస్రవాహయుక్తము ఉష్ణాపహరము అనునీటిని సేవించుటచే ఆరోగ్యాభివృద్ధి సంభవించును.
5 పూవు తేయలు గ్రహించుచున్న ఈ పాదపంటిని జూడుడు.
6 కాలానుగతిచే గొప్ప కాలవలను త్రవ్వుచున్నాడు

19 వ పాఠము

సమాసములు · తత్పురుషము

ఈ క్రింది వానిని జూడుడు.

1 నెలతాల్పు (నెలను ధరించినవాడు)
2. బాణహతుడు (బాణముచేగొట్టబడినవాడు)
3. దేవపూజ (దేవునికొఱకు పూజ)
4. దొంగభయము (దొంగవలని భయము)
5. బాలుని పుస్తకము (బాలునియొక్క పుస్తకము)
6. మాటనేర్పరి (మాటలయందు నేర్పరి)

ఇందు మొదటిది ద్వితీయాతత్పురుషసమాసము.
రెండవది తృతీయా తత్పురుష సమాసము.
మూడవది చతుర్థీ తత్పురుష సమాసము.
నాల్గవది పంచమీ తత్పురుష సమాసము.
అయిదవది షష్ఠీ తత్పురుష సమాసము.
ఆఱవది సప్తమీ తత్పురుష సమాసము.

1. పూర్వ పదమునకు విభక్త్యర్థము చెప్పికొనుటకు వీలగునవి తత్పురుష సమాసములు.

సంస్కృత పదములు రెండును తెలుగు విభక్తి ప్రత్యయములతో కూడుకొని యున్నవి.

మొదటిసమాసమునందలి పూర్వపదమగు "రాముని" అనునపుడు "రామునియొక్క" అని అర్థము. సమాసమున యొక్క అనునది లోపింపగా "రాముని" అని మిగిలినది. గృహము అను ఉత్తరపదము "ము -ప్రత్యయముతో గూడుకొని యున్నది

రెండవ సమాసమునందలి పూర్వపదమగు నిర్మలపు అను పదముయొక్క అసలు రూపము నిర్మలము అని తెలుపుచున్నది. అందువలన అది ము' అను విభక్తి ప్రత్యయముతో కూడుకొని యున్నదనియే మనము భావింపవలసి యున్నది.

ఉత్తమపదమగు 'జలము అనునది ము ప్రత్యయముతో గూడికొనియే యున్నవిగదా

కావున పైరెండు సమాసములును తత్సమ పదములతో నేర్పడినవే.

* 5. తత్సమపదములతో నేర్పడు సమాసము సాధ్యసమాస మనబడును.

* 6. సిద్ధసాధ్య సమాసములు రెండును సాంస్కృతికసమాసములే యగును.

ఈ క్రిందివానిని జూడుడు. చెట్టుకొమ్మ, చక్కనిపలక.

ఇందు మొదటి సమాసమునందలి పూర్వపదమైన చెట్టు అనునదియు ఉత్తరపదమైన కొమ్మ అనునదియు తెలుగుపదములే.

రెండవ సమాసమునందలి పూర్వపదమైన చక్క-ని' అనునదియు ఉత్తరపదమైన 'పలక అనునదియు, తెలుఁగు పదములే.

* 7. అచ్చ తెలుఁగు పదములతో నేర్పడు సమాసము ఆచ్చిక సమాస మనఁబడును.

గిమనిక ఆచ్చికమనగా అచ్చతెలుఁగు అనియర్థము. అచ్చతెలుఁగుఁదము లనఁగా తద్భవ దేశ్యపదములు. ఈ క్రిందివానిని జూడుఁడు.

1 చెఱువు నుదకము.

2. రాము ఁడు.

3. మంచి బాలకుఁడు

4. రాజు నానతి

పై సమాసములను బాగుగ గమనించి అందలి పూర్వోత్తర పదములు తత్సమ శబ్దముగో ఆచ్చికశబ్దములో తెలిసికొనునది

మొదటిసమాసమున -- చెఱువు (దేశ్యము) 2. ఉదకము (తత్సమము)

రెండవసమాసమున - 1. రాము (తత్సమము)
2 ఁడు (దేశ్యము)

మూడవసమాసమున -1 మంచి (దేశ్యము)
2 బాలకుఁడు (తత్సమము)

నాల్గవసమాసమున - 1. రాజు (తత్సమము) 2. ఆనతి (తద్భవము)

సమాసార్థమును పూర్తిగ తెలుపునట్టి యాపదముల మొత్తమును విగ్రహ మందురు.

విగ్రహ మనఁగా ఆకృతి. ___ పదములు మొత్తము సమాసముయొక్క ఆకృతిని (విగ్రహమును) పూర్తిగ తెలుపు చున్నవి. విగ్రహమును తెలుపుట యనఁగా సమాసమున లోపించిన విభక్తి ప్రత్యయమును తెలుపుట యని భావము

* 5. సమాసమును లోపించిన విభక్తి ప్రత్యయములను తెలుపుట విగ్రహ మనఁ బడును.

పరామర్శ

ప్రశ్నలు :

తత్పురుష సమాస మన నేమి?
తత్పురుష సమాస మెన్ని విధములఁ? అవి యెవ్వి?
విగ్రహ మన నేమి?
తత్పురుష సమాసములు రెంటిని వ్రాసి వాని విగ్రహములను తెలుపుడు

అభ్యాసము :

ఈ క్రిందివాని యందలి తత్పురుష సమాసములను గుర్తించి అవి ఏ తత్పురుషమో లనుగొని తెలుపుఁడు.

1 వాఁడు గడియారము పోయినది.
2 రంగని చొక్కా చిరిగినది.
3 మా తల్లిగారు సూర్యనమస్కారములు చేయుచున్నారు
4 మోవాఁడు పరీక్ష భయముచే క్రుంగి కృశించి పోవుచున్నాఁడు
5 గాంధీమహాత్ముఁడు నీతికోవిదుఁడు
6. జవహర్‌లాలు నెహ్రూ మాటనేర్పరి
7 దండధరుని దలఁచి ఎంతవారును భయపడు చుందురు

20 వ పాఠము

సమాసములు . కర్మధారయము

ఈ క్రిందివానిని జూడుఁడు .

1. నల్లని గుఱ్ఱము వేగముగాఁ బరుగెత్తు చున్నది.
2. ఆ చెట్టుపై చిన్ని పండ్లు గలవు.
3. నా కొక పెద్ద పుస్తకము గలదు.

మొదటి వాక్యమున 'నల్లని గుఱ్ఱము' అను నపుడు 'నల్లని అనునది విశేషణము. గుఱ్ఱము అనునది విశేష్యము. 'చిన్నిపండ్లు అనునపుడు 'చిన్ని' అనునదివిశేషణము. పండ్లు అనునది విశేష్యము. మూడవ వాక్యము 'పెద్దపుస్తకము అనునపుడు 'పెద్ద' అనునది విశేషణము 'పుస్తకము అను నది విశేష్యము.

జాగ్రత్తగా నరిశీలింపఁగా కర్మధారయ సమాసముల యందలి ఉత్తరపదములు క్రియతో నన్వయించు చున్నట్లు గమనింపఁ గలము.

నల్లని గుఱ్ఱము, చిన్నిపండ్లు, పెద్ద పుస్తకము అను నపుడు విశేషణమునకు విశేష్యముతోడ సమాసములు ఏర్పడుచున్నవి. ఇందు పూర్వపదములు విశేషణములుగాను, ఉత్తర పదములు విశేష్యములుగాను ఉన్నవి.

* 1. విశేషణమునకు విశేష్యముతోడి సమాసము కర్మధారయ మనఁబడును.
* 2. కర్మధారయముల యందు ఉత్తర పదముల క్రియలతో నన్వయించు చుండును.

ఈ క్రిందివానిని జూడుఁడు :

విశేషణ	విశేష్య
నిర్మల	జలము
శుభ్ర	వాయువు
విశాల	గృహము

పైవి సంస్కృత పదములతో నేర్పడుచున్నవి. సమాసముల చివర తెలుఁగు ప్రత్యయము చేరుచున్నది.

* 2 నిర్మల జలము, లోనగునవి సిద్ధకర్మధారయ సమాసములు.

ఈ క్రిందివానిని జూడుఁడు.

విశేషణ	విశేష్య
మదపు	దంశావళము
రమ్యంపు	హర్మ్యము

ఇంవు పూర్వపదములైన విశేషణములు తత్సమములు. ఉత్తరపదములైన విశేష్యములును తత్సమములు.

గమనిక .మదపు—దీనిమొదటిరూపము—మదము.

రమ్యంపు–దీనిమొదటి రూపము—గమ్యము.

* 3 రమ్యంపు హర్మ్యము లోనగునవి సాధ్యసమాసములు.

ఈ క్రిందివానిని జూడుఁడు.

విశేషణ	విశేష్య
పెద్ద	యిల్లు
గొప్ప	చదువు
పాడుగు	తీఁగ

ఇందు పూర్వపదములైనవిశేషణములు ఆచ్ఛికములు. ఉత్తర పదములైన విశేష్యములును ఆచ్ఛికములు.

*4 పెద్దయిల్లు లోనగునవి ఆచ్ఛిక కర్మధారయ సమాస ములు.

పరామర్శ

ప్రశ్నలు

కర్మధారయ సమాస మనగేమి ?

కర్మధారయ సమాసమున ఏపదము క్రియలో నన్వయించుచుండును?

ఆచ్ఛిక కర్మధారయమునకు రెండు దృష్టాంతము లిమ్ము.

అభ్యాసము

ఈక్రిందివానియందలి కర్మధారయములను గుర్తించి అవి సాంస్కృతికములో ఆచ్ఛికములో మిశ్రమములో తెలుపుము.

1 ప్రసిద్ధ గోదావరి తెలుఁగుదేశమున ప్రవహించుచున్నది.
2 శ్రీశైలము పుణ్యక్షేత్రము
3 హైదరాబాదు గొప్పనగరము.
4 ఎల్లప్రొద్దుల మంచిగాని పీల్చుచుండుము
5 పాపపనులు చేయరాదు
6 చెడుమాటలు పలుకరాదు

21 వ పాఠము

విరామ చిహ్నము – సింహావలోకము

*1. ఆపుదల లను సూచించు గుర్తులను విరామ చిహ్నము లందురు.

(1) బిందువు

ఈ క్రింది వాక్యములను జూడుఁడు :

రంగఁడు చదువుచున్నాఁడు. రాముఁడు వచ్చెను.

ఇంను వాక్యముల తుదిని బిందువు గలదు.

* 2. ప్రతివాక్యము చివరను బిందువుండును.

* 3. ఆపుదలలయందు బిందువునెద్ద చేయవలసిన ఆపుగల పెద్దది.

ఈ క్రింది వానిని జూడుము .

సంవత్సరము— దీనిని హ్రస్వీకరించి 'సం ' అనివ్రాయుదురు

క్రీస్తుశకము—దీనిని హ్రస్వీకరించి 'క్రీ.శ.' అని వ్రాయుదురు

భాషాప్రవీణ—దీనినిహ్రస్వీకరించి 'భా. ప్ర.' అనివ్రాయుదురు

* 4 హ్రస్వీకరించిన పదములను సూచించు నక్షరముల తుదిని బిందు వుంతురు.

(2) ప్రశ్నార్థక చిహ్నము

ఈ క్రింది వాక్యములను జూడుము.

నీవు ఎపుడు వచ్చితివి? రాము డెచట నున్నాడు?

ఈ ప్రశ్నార్థకవాక్యములతుదిని ప్రశ్నార్థకచిహ్నము గలదు.

* 5. ప్రశ్నార్థక వాక్యముల తుదిని ప్రశ్నార్థక చిహ్న ముంచును.

* 6. ఆపుదలలయందు బిందువునెద్ద ఎంతసేపు ఆపుదుమో ప్రశ్నార్థకచిహ్నమునెద్దను అంతసేపు ఆపవలయును.

(3)రాగచిహ్నము

ఈ క్రింది వానిని జూడుము

1. ఆహా ఆ విమానమెంత ఎత్తుగా ఎగురుచున్నది

ఈ వాక్యము ఆశ్చర్యమును తెలుచున్నది.

ఇంపు వాక్యముతుదిని, మొదటిపదము తుదినిగల చిహ్నములను రాగచిహ్నము లందురు.

ఆహా అనునది ఆశ్చర్యమును తెలుపు పదము.

* 7. (క) ఆశ్చర్యాదులను తెలుపు వాక్యము తుదిని, ఆశ్చరమును దెలుపు పదము తుదిని రాగచిహ్న ముపయోగింతురు.

(చ) రాగచిహ్నమును ఆశ్చర్యాద్యర్థక చిహ్నమ నియు నందురు.

(4) వాక్యాంశబిందువు

ఈ క్రింది వాక్యములను చదువుఁడు

1. రామా, పాఁపములను చదువుము
2. రాముఁడు, రంగఁడు నీవు నేరుఆడుకొందామా!
3. నేను అన్నముతిని, బడికిపోదును.

వాక్యముల మధ్యయందు కనఁబడు చిహ్నములె వాక్యాంశ బిందువులు.

* 8. వాక్యాంశబిందువు వాక్యములమధ్య నుండును.
* 9. వాక్యాంశబిందువును ఆంగ్లమున 'కామా' అందురు.
*10 వాక్యాంశబిందువు సంబోధన పదము తరువాత నుండును (మొదటి వాక్యము నందువలె)
* 11. వాక్యమునందు ఏకాన్వయముగల పదముల తుదిని అది వాడఁబడును. (రెండవవాక్యమునందువలె)
* 12. వాక్యమునందలి యసమాపక క్రియతుదిని, అదివాడ బడును. (మూఁడవవాక్యమునందువలె)

(5) అర్ధాంశ బిందువు

ఈక్రిందివాక్యములను చదువుఁడు

1. ధనము సుఖము నిచ్చును ; జ్ఞానము మోక్షము నొసఁగును.

2. చదువని వాఁడజ్ఞుఁడగును; చదివిన సదసద్వివేకము కలుగును.

3. రాముఁడు సమయమునకు వచ్చెను • లేనిచో బండి అందిడెదికాదు.

వాక్య మధ్యముఁగల చిహ్నమును అర్ధాంశబిందు వందురు.

* 13 బిందువునెద్ద ఆపుకాలములో సగముకాలముఅర్ధాంశ బిందువునెద్ద నాపవలయును.

*14. మహావాక్యములు మొదలగు వానియందు గల ముఖ్య వాక్యముల తుదిని అది వాడఁబడును.

*15. పదాంతరమును సూచించు వాక్యముల తుదిని అది వాడఁబడును. (3. వాక్యము నందువలె)

* 16. అర్ధాంశ బిందువును అర్ధబిందు వనుటయుఁ గలదు.

(6) న్యూన బిందువు.

ఈ క్రిందివాక్యమును జూడుఁడు.

సూర్యుఁడస్తమింపఁగనే అంధకారము వ్యాపించుచని తలఁపకుము చంద్రుఁడింకను నుంపలేదు.

వాక్యము మధ్యఁగల చిహ్నమును (•) నూనబిందు వందురు

* 17 దూరసంబంధముచే నెప్పు డెండు ప్రత్యేకవాక్యముల మధ్య న్యూనబిందు వుపయోగింతురు

గమనిక : ఇది అర్ధాంశ బిందువుకంటె ఎక్కువఆపుదలను బిందువుకంటె తక్కువ ఆపుదలను అపేక్షించును. బిందువు తరువాత ఎక్కువ ఆపుదలను అపేక్షించు విరామచిహ్న మిదియే.

దీనివాడుక క్రమముగ తగ్గిపోవుచున్నది.దీనిస్థానమును అర్ధాంశ బిందు వాక్రమించు చున్నది.

(7) అనుకరణ చిహ్నము

ఈక్రింది వాక్యములను చదువుడు

"యథారాజా తథాప్రజా" యన వినవే.

"దేశ భాషలయందు దెలుఁగు లెస్స" అని శ్రీకృష్ణదేవరాయలు వచించెను

* 18 ఇతరుల పదములను గాని వాక్యములను గాని వాడవలసి వచ్చినపుడు వానిని అనుకరణచిహ్నముల మధ్య నుంతుము.

(8) కుండలీకరణము

ఈక్రింది వాక్యములను చదువుడు .

1. రాముఁడు (మనపాఠశాలావిద్యార్థి) మదరాసు పోవుచున్నాఁడు.

2. గోపాలుఁడు (నందనందనుఁడు) కంసుని సంహరించెను.

ఇందు ( ) అను గుర్తులు కుండలీకరణ చిహ్నములు

౮౮ ఎ య్యే ఓ ఓ ఎ య్య ఓ ఓ ఓ

వ్యా స భా గ ము

మొ ద టి పా ర ము

పరిచ్ఛేదము - దాని నిర్మాణము

వ్యాసమునకు పరిచ్ఛేదము ప్రాణము.

పరిచ్ఛేద మనఁగా ఖండము అని యర్థము అనఁగా వ్యాస శరీరమునందు పరిచ్ఛేదము ముఖ్యమైన యొక అంగము అని భావము.

వ్యాసము వివిధ భావపరంపరామయమై యుండును. అందు ముఖ్యభావములను విభజించుకొనుటచే కొన్ని భాగము లేర్పడును. అట్టి భాగములనే పరిచ్ఛేదము లందురు.

పరిచ్ఛేదమును నిర్మించుట సామాన్యము గాదు. పరిచ్ఛేద నిర్మాణమునకు పెక్కు విధులు గలవు.

పరిచ్ఛేదమును నిర్మించునపుడు మన మీ క్రింది యంశములను ముఖ్యముగా గుర్తించు కొనవలయును

1. ఐక్యము. 2. ముఖ్యాంశస్థానము. 3. పరిపూర్ణము. 4 ముగింపు

ఐ క్య ము :

వాక్యనిర్మాణమునకు పదములు అవసరములు. వాక్యమును నిర్మించు పదము లన్నియు ఒకే యర్థమును బోధించుచుండును. అట్లే పరిచ్ఛేదమును నిర్మించు భాగము లన్నియు ఒకే భావమును బోధించు చుండును. ఇట్లుండుటయే ఐక్యమనఁ బడును. ఐక్యములేని పరిచ్ఛేదము వ్యర్థము.
ఈ క్రింది పరిచ్ఛేదమును జూడుఁడు.

1. ఈ ప్రపంచమున పదునాలుగు వర్షములు గల బాలుఁడుగా నుండుటకంటే గర్హింపఁదగిన విషయము యటి యొకటి లేదు. 2. ఆతఁడు అలంకార ప్రాయుఁడుగా నుండఁ దగఁడు. ఉపయోగకారియు కాఁజాలఁడు. 3 బిడ్డపై వలెఅత నిపై ప్రేమ క్రుమ్మరించుటకు సాధ్యముకాదు. 4 ప్రతికార్య మునకును ఏదో రీతిగా ఆతఁడు విఘ్నకారియే యగు చుం డును. 5. ఆతఁడు బాలునిరీతిగా సంభాషించినచో ఎంత నంగనాచిరా' యందురు 6. యువకుని విధాన సంభాషించి నచో ' ఎంత పొగరఁ బోతురా ' యందురు (రవీంద్రనాథ ఠాకూరు)

పై పరిచ్ఛేదము నందు ఆఱు వాక్యములు గలవు ఇందు ముఖ్యాంశము మొదటి వాక్యమునందే చెప్పఁ బడినది. తక్కిన అయిదు వాక్యములు మొదటి వాక్యమునందు చెప్పఁ బడిన భావమును పోషించునవియై యున్నవి

"ఐక్యము" అనునది పై పరిచ్ఛేదమున తేట తెల్ల ముగా నగపడు చున్నది గదా

2. ముఖ్యాంశస్థానము —

ప్రతి పరిచ్ఛేదమునందును ముఖ్యమైన భావముండును. దానిని ముఖ్యాంశ మందురు. సందర్భము ననుసరించి, ముఖ్యాంశమును పరిచ్ఛేదము యొక్క ప్రథమ వాక్యముగనే పేర్కొనవచ్చును. అటుమీఁద దానికి పోషకములైన వాక్య ములను వ్రాయవచ్చును. (పైపరిచ్ఛేదమునందుముఖ్యాంశము పరిచ్ఛేద ప్రథమ వాక్యముగనే పేర్కొనఁబడినది.)

కొందఱు ముఖ్యాంశమును పరిచ్ఛేదమునందలికడపటి వాక్యమునందుంతురు. అట్టి పద్ధతిని పరిచ్ఛేదమునందలి పై వాక్యములు ముఖ్యాంశమును పోషించు హేతువులై యుండును

ఈ క్రింది పరిచ్ఛేదమును జూడుఁడు —

మిని" యొక్క తల్లి మిక్కిలి పీతికిది. వీధిలో ఏదేని చప్పుడైనపుడు ఇంటివైపుగా మనుజులు వచ్చునపుడును, దొంగలో, క్రొత్తబోతులో, పాములో, పులులో వచ్చుచున్నవను నిర్ణయమును చేసికొనుచుండును ఇన్ని సంవత్సరముల అనుభవము కల్గినను ఆమె తన సహజ భయమును జయింపలేకపోయినది. అందువలననే 'కాబూలు వాలా ను గుఱించి ఆమెకు అనేక సందేహములులమ్మగాను చుంటివి , అతనిపై ఒక కన్ను ఉంచి కనిపెట్టుచుండు" మని తఱుచుగా నన్ను ప్రార్థించుచుండెది.

(రవీంద్రనాథఠాకూరు)

ఈ పరిచ్ఛేదమునందుముఖ్యాంశము కడపటి వాక్యమునందు సూచింపఁబడినది. పైవాక్యములన్నియు ముఖ్యాంశమును పోషించు హేతువులై యున్నవి.

గమనిక .

మన మొక విషయమును జాగ్రత్తగ గుర్తుంచుకొనవలయును. ఒక పరిచ్ఛేదమున రెండు మూఁడుముఖ్యాంశములను వ్రాయరాదు. అట్లు చేసినచో మనము వేర్కొను ముఖ్యాంశమేదియో చదువువారి కెఱుక పడను. విషయమంతయు గందరగోళముగానుండి చీకాకు కల్గించును.

3. పరిమాణము.

చిన్న చిన్న వాక్యములు ఎట్లు అన్వయ సౌలభ్యమును స్పష్టతను ప్రకాశింపఁజేయునో అట్లే చిన్ని చిన్ని పరిచ్ఛేదములు చక్కఁగా స్పష్టముగా భావమును ప్రకటించుచుండును. కాని అసాధారణ పరిస్థితులయందు పెద్ద పరిచ్ఛేదములు కూడ ఆవశ్యకము లేయగును. కాని చిన్ని పరిచ్ఛేదములు వ్రాసినను పెద్ద పరిచ్ఛేదములు వ్రాసినను స్పష్టతకెట్టి భంగము గలుగ నీయరాదు సాధారణముగా వ్యాస పరిమాణమును బట్టి పరిచ్ఛేద పరిమాణమును గూడ నిర్ణయించుకొనుచుందురు.

4. ముగింపు.

పరిచ్ఛేదమునందలి మొదటి వాక్యమెంత ముఖ్యమో తుది వాక్యము కూడ అంత ముఖ్యమే. తుది వాక్యమునే ముగింపు వాక్యమందురు. పరిచ్ఛేదము నందలి మొదటి వాక్యము ముఖ్యాంశమును ప్రకటించు చుండునది యగుచో తుదివాక్యము పరిచ్ఛేదసారాంశమును తెలుపునదియై యుండ వలయును.

గమనిక.

ఈ విషయము స్పష్టపడుటకై ఐక్యము—అను దానికి దృష్టాంతముగా నిచ్చిన పరిచ్ఛేదమును జదువుఁడు.

పరామర్శ

ప్రశ్నలు

పరిచ్ఛేద మన నేమి? పరిచ్ఛేద నిర్మాణమున గమనింప కలసిన యంశము లెవ్వి? ఐక్యము అన నేమి? పరిచ్ఛేదము నందు ముఖ్యాంశమునకుఁ దగిన స్థానమెద్ది? పరిచ్ఛేద పరిమాణ మెట్లుం

డుట మంచిది ? పరిచ్ఛేదము ముగించు సపుడు గమనింప వలసిన యంశమేమి ?

అభ్యాసము

ఈ క్రింది పరిచ్ఛేదమునఁగల విశ్యాది విశేషములను వేరొక్కనది.

గాంధీ మహాత్ముఁడు వాస్తవముగా మానవాతీత ప్రజ్ఞాధురం ధరుఁడు ఆ బాసినోటినుండి వెలువడు చిఱునవ్వు ఆసేతు హిమా చలము చల్లనవెన్నెలలు వెదజల్లి ఎల్లరను ఆనంద పరవశులను చేయ గలదు ఆతని చిటికెన వ్రేలియొక్క కదలికయే సర్వ భారతీయులను కార్యోన్ముఖులను జేసి శాంతిసమర సన్నద్ధులను జేయఁగలదు ఆతని నోటినుండి బయల్ వెడలు ఒక్క పలుకు కప్పురపు పలుకువలె ప్రేమ సౌరభముల నాలుగు దిక్కుల వ్యాపింపఁజేయ గలదు ఇట్టి ఆకర్షణ మహాత్ముఁడగుటలో ఆశ్చర్యమేమి ?

సాధికము

సాకల్యముగా ఒక పరిచ్ఛేదమును నిర్మించి అందలి విశ్యమును ముఖ్యాంశమును నిరూపించునది

రెండవ పాఠము

వ్యాసరచన

ఒక విషయమును గుఱించి ఒకనికి గల భావములను ఒక క్రమమైన పద్ధతిలో, మనోహరముగా విస్తరించి వ్రాయుటయే వ్యాసము.

స్వతంత్ర భావపరంపరలను ధారావాహికముగా విజృంభింపఁజేయుము, ఉపజ్ఞాపూర్వకముగా వ్రాయఁగల్గుట ఎల్లరకును సాధ్యపడు విషయము గాదు. కాని ప్రతి విద్యార్థియు కొంత శ్రద్ధ తీసికొనినచో సంప్రదాయసిద్ధమును, క్రమపద్ధతిచే

శోభితము మనోహరమును అగు వ్యాసమును నిర్మింపఁగల దనుటలో సందేహము లేదు.

వ్యాసగుణమును నిర్ణయించుపట్ల అందలి స్వతంత్ర భావముకంటె మనోరంజకత్వమునకే ప్రాధాన్య మీయఁ బడును ముఖ్యముగా విద్యార్థి వ్యాసములలో మనస్సు రంజింపఁజేయు గుణమునకే ఎక్కువ ప్రాధాన్య మీఁబడును.

చక్కని వ్యాసములు వ్రాయఁదలచుకొను విద్యార్థులు ప్రి పరిశీలనమును జాగరూకతతోఁ జేయు చుండవలయును.

వ్యాసభాగములు :

వ్యాసములు ముఖ్యముగా మూఁడు విధములుగా విభాగింపఁబడి యున్నవి.

1. కథన వ్యాసములు (Narrative essays)
2. వర్ణన వ్యాసములు (Descriptive essays)
3. గుణవ్యాసములు (Reflective essays)

కథనవ్యాసములు అనఁగా కథలు, చారిత్రక విషయములు, జీవిత విశేషములు, ప్రయాణములు, అపాయములు మొదలగు వానిని గుఱించి తెలుపుచుండునవి.

వర్ణన వ్యాసము లనఁగా పశుపక్ష్యమృగాదులు, వృత్తి సంస్థా పరిశ్రమలు, నదీనదములు, పండుగ పబ్బములు. వల్లి వక్కణములు, భవన భువనములు, పర్వత సముద్రములు శాస్త్ర సారస్వతములు మొదలగు వానిని వర్ణించుచు, లేక వివరించుచు వ్రాయు వ్యాసములు.

గుణవ్యాసము లనఁగా సత్యము మొదలగు గుణము లను గూర్చియు సాంఘిక విషయములు, రాజకీయ విషయ ములు మొదలగు వానిని గూర్చియు, ఊహించియు, ఆలో చించియు వ్రాయు వ్యాసములు.

రచనా విధానము.

మనము ఏ విధానమునకుఁ జెందిన వ్యాసము వ్రాయ యత్నించినను ఒక్క ముఖ్య విషయమును గుర్తుంచుకొన వల యును. వ్యాసమునందలి భావపరంపరలు ఒక క్రమస్థితిలో నుండవలయును.

పరిచ్ఛేదమునందలి వాక్యములు హేతుబద్ధ పరిణామ పద్ధతిని శోభించుచు ముఖ్యాంశమును పోషించునవిగా నుండ వలయును.

మొదటి పరిచ్ఛేదము, తరువాతి పరిచ్ఛేదమును పరిం చుటకు ఆసక్తిని, లొందరను గల్గించుచుండ వలయును.

పరిచ్ఛేద నిర్మాణ సందర్భమున ఇంతకుముందు మనము చర్చించుకొనిన రీతిగనే వ్యాసమునందును ఐక్యము ముఖ్యాంశ స్థానము స్పష్టత, మనోహరత్వము అనునవి ముఖ్యముగ నుండవలయును. ఆ యా గుణములు పరిచ్ఛేద నిర్మాణమున తీసికొను శ్రద్ధనుబట్టియే వ్యాసమునందు శోభించు చుండును.

పరిమాణము —

వ్యాస పరిమాణ విషయమునఁగూడ మనముఅత్యంత శ్రద్ధ తీసికొనవలసి యుండును. వ్యాసపరిమాణమును మనస్సు నందుంచుకొనియే పరిచ్ఛేద పరిమాణమును నిర్ణయించు

కొనుట మంచిది. అర్హ పరిమాణముగల అంగసౌష్టవముచే చిత్తరు వెట్లు శోభించునో వ్యాసము గూడ అర్హపరిమాణము గల పరిచ్ఛేదములచే శోభించు చుండును.

సాధారణముగ విద్యార్థులను పుట లేక పుటన్నర వ్యాసములు వ్రాయుఁడందురు. వ్యాసమును దాని పరిచ్ఛేదములను వారు అర్హ పరిమాణములో నిర్మాణము చేసికొనవలసును. గడువు మీఱితే వ్రాయుటయు గడువు మీఱుచున్నను తొందరచే వ్యాసమును అకస్మాత్తుగా నాపుటయు, వ్యాసమునకు వికారమును తెచ్చి పెట్టును.

ప్రశ్నలు: పరామర్శ

వ్యాసమన నేమి? వ్యాసగుణములను నిర్ణయించుటలో నేని ప్రధానమగు నైకొందుము? చక్కని వ్యాసములు వ్రాయఁదలఁచినవాఁడు అవలంబింప వలసిన విధులేమి? వ్యాసములు ఎన్ని విధములుగా విభాగింపఁబడి యున్నవి? అవి యెవ్వి? గుణవ్యాసములన నేమి? కథనవ్యాసములన నేమి? వర్ణనవ్యాసములన నేమి? వ్యాసపరిచ్ఛేదములు పరస్పర సందింప పెట్టిదిగ?

అభ్యాసము :

ఈ క్రింది శీర్షికలు ఏవ్యాస విభాగమునకు చెందునో తెలుపుము
1. గాంధీమహాత్ముఁడు 2 ఢిల్లీపట్టణము 3 కథా పూరణము
4 కత్తి-కలము అను రెండింటిలో ఏది శ్రేయస్కరము 5 నీవు చూచిన యొక వీథి ప్రమోదము 6 హంపీయాత్ర 7 హిమాలయపర్వతము. 8 సముద్రము. 9 అహింస 10. ప్రేమ. 11 శ్రీకృష్ణదేవరాయలు

సాధకము

ఒక కథన వ్యాసము ఒక వర్ణనవ్యాసమును ఒక గుణవ్యాసమును వ్రాయుఁడు

మూఁడవ పారము

ఉపక్రమణము - వివరణము -ఉపసంహారము

వ్యాసరచన

ఒక విషయమును గుఱించి మనము వ్యాసము వ్రాయ వలసి యున్నప్పుడు ఆవిషయమునకు సంబంధించిన అంశముల నన్నింటిని తో ఁచిన వానిని తోచినట్లుగా ఒక కాగితముపై వాసికొనుట యుక్తము.

అట్లు వ్రాసికొనిన యంశములను బాగుగా పరిశీలించి ఉచితములై, మనోహరత్వమును ఆపాదింపఁ జేయఁజాలు అంశములను మాత్రము గుర్తుపెట్టుకొనవలయును. వాని నన్నింటిని క్రమ పద్ధతిలో పెట్టుకొనవలయును

అటుపై పరిచ్ఛేద నిర్మాణమునకు అనువగు నట్టి ముఖ్యాంశములను జాగ్రత్త చేసికొనవలయును. ముఖ్యాంశ మునకు సంబంధించిన పోషక వాక్యములను ఆలోచించుకొన వలయును. ఈవునరాలోచన సమయమున కొన్ని నూతనాంశ ములు మనస్సునకు సహజముగా తట్టుచుండును. వాని నెల్ల ఉచితస్థానములందు గుర్తుపెట్టుకొని యుంచవలయును.

అంశముల క్రమ పద్ధతిలో గుర్తుపెట్టుకొనుట పూర్తి అయిన తోడనే వాని నన్నింటిని ఒక మాఱు జాగ్రత్తగా చదువుకొనవలయును. సర్వ సాధారణములై, ఇంపునింపఁ జాలని యంశములను వృథాగా పెంచి వ్రాయుటవలన ఎట్టి ప్రయోజనము లభింపదు. శైల్వీ ప్రయాణముగూర్చి వర్ణింప వలయు ననుకొనుడు. అయ్యవసరమున మనము శైల్వీస్టేషను నకుఁ బోవుటకు చేసిన ప్రయత్నముల వివరములచేగాని,

టికెట్టు కొనునప్పటి కష్ట పరంపరల వివరములచేగాని, స్టేషను నుదలి వివిధదృశ్యముల విఘ్నల వర్ణనములచేగాని పాఠకులకు విసుగు పుట్టింపరాదు. ప్రయాణ విశేషములే ముఖ్యముగా దెలుపుచుండ వలయును.

1. ఉపక్రమణము (Introduction)

ప్రారంభమునందు వ్యాసమునకు ఉపోద్ఘాతప్రాయముగ ఒక పరిచ్ఛేద ముండుట సంప్రదాయము. ఆ పరిచ్ఛేదమును ఉపక్రమణము లేక ఉపక్రమము అని అందురు సాధారణముగా ఉపక్రమమున శీర్షికను గుఱించి వివరింతురు.

మఱికొందఱు ఉపక్రమమును మఱియొకరీతిగా ప్రారంభింతురు. వ్యాసవస్తువునకు అనుగుణముగా నుండు చిన్న కథతో వ్యాసమును ఉపక్రమింతురు. కొందఱు లోకోక్తితో వ్యాసము ఉపక్రమింతురు. మఱికొందఱు అనువాద వాక్యముతో వ్యాసము ఉపక్రమింతురు మఱికొందఱు చర్చనీయాంశముతో వ్యాసము ఉపక్రమింతురు. ఎట్టి ఉపక్రమపరిచ్ఛేదము లేకయే సూటిగా వ్యాసము ప్రారంభించువారును మఱికొందఱు గలరు

గొప్ప వ్యాసరచయితల కొన్ని ఉపక్రమ విధానములు విద్యార్థుల ఉపయోగార్థము ఈక్రింద ఉదహరింపఁబడుచున్నవి "ఎడిసన్" అను ఆంగ్ల ప్రఖ్యాత రచయిత "ఎమొభిమాన వికారములు" అను వ్యాసమునకు వ్రాసిన ఉపక్రమ సారాంశము క్రింద చూపబడు చున్నది.

ఉపక్రమము — మేను ఎమొభిమాన వికారములను గూర్చి సంభాషించుకొనునపుడు నా ముఖ్య మిత్రుఁడైన

సర్. రోజర్ తన చిన్ననాటి వృత్తాంతము నొకదానిని చెప్పుచుండెడివాడు. అప్పు డాతడు పాఠశాలయందు విద్య నభ్యసించు చుండెను. ఇంగ్లండులోని రాజకీయపక్షములు తీవ్ర వాద విద్వేషములకులోనై యుండెను అట్టి సమయమున అతడొకనాడు వీధినిబోవుచు " సైంట్ యాని సందు ఎట నున్నది ! యని యొకని నడిగెను. అతడు రోజరు విద్యార్థి ప్రశ్నమునకు సమాధానము చెప్పటకు బాలుగా అతనిని దూషించి 'యాని' యను నామెను సైంటు (దేవత) గాజేసిన దెవరు ! అని కోపించెను.

అటుపై రోజరు మతికొంతదూరమేగి, మతియొకని సమీపించి "సైంటుయాని సందు" అని అడుగుటకు భయపడి 'యాని సందు ఎటనున్నది ! యని యడిగెను. అందుపై అతడు మిక్కిలి కోపించి "నీవు పుట్టకపూర్వము ' యాని ' సైంటుగా నుండెడిది. మఱల నిన్ను డిరితీసిన యనంతరము 'యాని'సైంటుగా నుండఁగలదు" అనిసమాధానమిచ్చెనఁట. విద్యార్థియైన రోజరు అటుపై ఆ పేరెత్తుటకును, ఎత్తకుండుటకును భయపడి " ఈసందు నేమందురు ! ఈసందు పేరేమి ! "అని అడుగుచు పోయి తనకు వలయు సందును కనుగొనెనఁట.

ఈ పరిచ్ఛేదము "పక్షాభిమాన వికారములు" అను వ్యాసమునకు ఉపక్రమముగా, ఎంత మనోహరముగా ఉన్నదో చూడుఁడు.

ఆంధ్ర ప్రఖ్యాత రచయిత యొకరు స్త్రీ విద్యను గుఱించి వ్యాసము వ్రాయుచు "ముదితల్ నేర్వఁగరానివిద్య

గలదే ముద్దార నేర్పించినన్ ' అను అనువాద వాక్యముతో వ్యాసమును ఉపక్రమించెను. ఈ ఉపక్రమము ఎంత మనోహరముగా. సందర్భశుద్ధిగా నున్నదో చూడుడు.

ఇట్లే 'మహాత్మా గాంధి విద్యార్థిదశ' అను వ్యాసము నకును "పూవు పుట్టగనే పరిమళించును" అను లోకోక్తిని ఉపక్రమ పరిచ్ఛేదముగా నుంచుట మిక్కిలి తగియుండును.

మటికొందఱు ఎట్టి ఉపక్రమము లేకయే వ్యాసము సూటిగా ప్రారంభించు వారును గలరు 'కార్లైలు' అను ప్రఖ్యాత వ్యాసరచయిత సంగీతమును గుఱించి వ్యాసము వ్రాయుచు, ఈ క్రింది రీతిగా ఉపక్రమించుట అచ్చెరువును, ఆహ్లాదమును గల్గించుచున్నది. నిజకృతిని గుఱించిపాడగల పాటకుని మా కిండు, మా కిండు."

ఇందు సంగీతము అను వ్యాసము సూటిగా ప్రారంభింపబడుచున్నది. అయ్యును ఈ మొదటి వాక్యము ఎంత ఉద్వేగవంతముగా నున్నదో గమనింపుడు.

పైన సూచించిన విధములుగా వ్యాసోపక్రమమును మనోహరముగా నుంచునటులజేయుటకు విద్యార్థులుప్రత్యేక శ్రద్ధ తీసికొనవలయును. సాధారణముగా ఉపక్రమ పరిచ్ఛేదములను వ్రాయుటయె విద్యార్థి వ్యాసములకు తగియుండును.

వివరణము (వస్తువు)

వ్యాసమున ఈ భాగము మిక్కిలి ముఖ్యమైనది.

మనము సేకరించుకొనిన యంశము లన్నింటిని క్రమ పద్ధతిలో ఈ భాగమున నుంచవలయును. చక్కని భావములు

వానికే దీటగు పదములు గలిగి, ఈ భాగము నిర్దుష్టమై రసవంతమై సుబోధకమై, సుస్పష్టమై యొప్పారు చుండవలయును.

వ్యాసవస్తువును వ్రాయునపుడు మన మొక యంశమును గుర్తించు కొనవలయును. మనము కథన వ్యాసము వ్రాయుచుండు పట్టమునందు ప్రతిముఖ్యసంఘటనముయొక్క వివరణమును ఒక పరిచ్ఛేదముగా వ్రాయుచుండ వలయును

వర్ణనవ్యాసము వ్రాయుచుండు పట్టమునందు వర్ణింపఁబడు దృశ్యముయొక్క ప్రతిభావము ఒక్కొక్క పరిచ్ఛేదముగా వ్రాయుచుండ వలయును.గుణవ్యాసమును వ్రాయుచుండు పట్టమున భావపరంపర యందలి ప్రతి ముఖ్యాంశమును ఒక్కొక్క పరిచ్ఛేదములో నుంచవలయును.

(ఉపసంహారము పరిసమాప్తి)

వ్యాసపరిసమాప్తియువ్యాసస్వభావమునుబట్టి మాఱుచుండును. కథన వ్యాసములయందు పరిసమాప్తిసహజముగా స్వతస్సిద్ధముగా నుండ వలయును. వర్ణన వ్యాసములయందు పరిసమాప్తి పరిచ్ఛేదము దృశ్యమును కండ్లకు కట్టునట్లు చేయునదియై యుండవలయును. గుణవ్యాసములయందు పరిసమాప్తి సహేతుక భావ పరిణామబద్ధమై యుండవలయును.

ఈ క్రిందఁ జూపఁబడిన ప్రఖ్యాత రచయితల పరిసమాప్తి విధానములను గమనింపుఁడు.

జఫరీ" అనురచయిత "ఆగస్టుమాసర్ధుంకారము" అను వ్యాసమును వ్రాయుచు, ఈ క్రింది విధముగా పరిసమాప్తి చేసెను. గాలిచైతన్య పరిపూరితమై ధ్వని మనోహరమై యుండెను."

"చార్లెస్ లాంబు" అను ప్రఖ్యాత వ్యాస రచయిత తన "లండను నివాసి" అనువ్యాసమును క్రింది విధముగా పరిసమాప్తి చేసెను.

ఆ నగరము యొక్క ధ్వని-ధూమ-జనసమూహ ముల మధ్య పెరుగుచు, నా హృదయమును అట్టి అన్యాయ దృశ్యములను అప్పగింపనిదే మతినేనెట్లు జీవితమంతయు గడిపితిని "

వ్యాస పరిసమాప్తి ని గుఱించి "హెండ్ర్సన్ "ఫీర్మ్" అను ఇరువురు ప్రఖ్యాత రచయితలు ఇచ్చిన అభి ప్రాయము యొక్క సారాంశము ఈ క్రింద పొందుపఱుప బడుచున్నది.

" వ్యాసమును ఏదోవిధముగాపరిసమాప్తి చేయుము. పరిసమాప్తి చదువు నప్పటికి వ్యాసము తుదిని వచ్చితిని గదా అని భావింప వలయును. పరిసమాప్తి చదువునప్పటికి వ్యాసము అయిపోయిన దని అనిపించున ట్లుండరాదు. మతి వ్యాసము అటనుండియే ప్రారంభ మగుచున్నదా? ఏమి! అని అనిపించు నట్లుండవలయును. అనఁగా భావములను ఊహలను పరిసమాప్తి పరిచ్ఛేదము రేకెత్తించు నట్టిదిగా నుండవలయును

ప్రశ్నలు. పరామర్శ

వ్యాసమువకు వలయు అంశములను సేకరించు విధాన మేమి? సేకరించుకొనిన యంశములను క్రమపద్ధతిలో పెట్టు విధానమును తెలుపునది ఉపక్రమణము అన మేమి? వ్యాసమునొక్క ఉప క్రమణ పెట్టుండ వలయునా? వ్యాసవస్తువు అన మేమి? వ్యాసవస్తువును వ్రాయువపుడు గమనింప వలసిన యంశము లెవ్వి? పరిసమాప్తి

అన గేమి ? వ్యాసమొక్క పరిసమాప్తి ఎట్లుండ వలయును ?
అభ్యాసము

కథన వ్యాసమును వర్ణనవ్యాసమును గుణవ్యాసమును వ్రాసి వాని ఉపక్రమ- వివరణ- పరిసమాప్తులను వ్రాయునపుడు మీరు తీసికొను జాగ్రత్తలను వివరింపుడు

4 వ పా ర ము
అసమగ్ర కథా పూరణము
(క థ న వ్యా స ము)
(Completion of Incomplete story)

గమనిక.

ఇచ్చిన సూచన లన్నియు ఒకటి రెండు పర్యాయములు బాగుగ చదువుకొనునది.

కథయొక్క స్వరూపమును తెలిసికొనిన తరువాత సూచన లందించు నంత వఱకు గల కథాభాగమును పూర్తి చేయునది. మిగిలినకథాభాగమును జాగ్రత్తగా ఊహించి ఒక నిర్ణయము చేసికొనునది. ఆ నిర్ణయప్రకారము అసమగ్ర కథను పూర్తి చేయునది.

ఊహించి పూరించిన కథాభాగము, ఇచ్చిన కథాభాగము తోసహజముగా అతికిపోవునట్టిదిగా నుండవలయును. అప్పటికి పని పూర్తి అయినట్లే.

అంతియేకాని పూరించిన కథాభాగము ' ఇట్లుండ వలయును; అట్లు ండవలయును ' అను నియమము లేదు.

ఇట్టి కథా పూరణ వ్యాసము ఆలోచనాశక్తిని విజృంభింప జేయుటకును, వికసింప జేయుటకును జాలి యుండును

అందుచే విద్యార్థులు అసమగ్ర కథాపూరణ వ్యాసములను ఎన్ని వ్రాసిన అంత మంచిది.

ఈ క్రింది యసమగ్రకథాసూచనల సాయముతో కథను పూరింపుము.

ఒక బ్రాహ్మణుడు — ఒక దినమున అతని భార్య అ గ్రామముననే గల పుట్టింటికి పోవుట — రాజుదగ్గరనుండి దాన స్వీకృతికై ఆహ్వానము వచ్చుట — ఏకపుత్ర సంరక్షణార్థమై బ్రాహ్మణుడు తటపటాయించుట — తుదికి మిగిలి సంగతి గురునకు వచ్చుట. — బిడ్డను సంరక్షించుచుండు మని సైగ లచే దానికి తెలుపుట — బ్రాహ్మణుడు రాజగృహము నకు పోవుట — ముంగి బిడ్డను రక్షించుచుండుట — ఉయ్యెల చేరులనుండి క్రొచ్చు పాము దిగినచ్చుట — ముంగి దానిని ఖండ ఖండములుగా ఖండించుట — నెత్తురు అలముకొనిన ముఖముతో బైటికి వచ్చుట — రాజగృహమునుండి హడా వుడిగా వచ్చు బ్రాహ్మణుడు ముంగిని చూచుట — బాలుని ఖండించెనని ఊహించుట — గొంప మునిగినదని కోపపరవశుడగుట — —

కథాపూరణము

శీర్షిక తొందరపడి ఎట్టి పనిని చేయరాదు.

ఉపక్రమము ఒక పనిని చేయునపుడు ఆలోచించి చేయవలయును. అంతియే కాని తొందరపడి ఏ పనియును చేయరాదు. అట్లు చేసినవాడు తప్పక పశ్చాత్తప్తుడగును.

వస్తువు. పూర్వమొకగ్రామమునఒకబీద బ్రాహ్మణుడుండెను అతడొక ముంగిని పెంచుచుండెను. అతనికి ఒక

బిడ్డయుండెను. ఒకనాఁడాతని భార్య ఆ గ్రామముననే గల తన పుట్టినింటికి పోయెను. బ్రాహ్మణుఁడు బిడ్డసంరక్షణార్థము గృహము నందే యుండెను.

నాఁడు పర్వదిన మగుటచే "వెంటనే వచ్చి దానము గొనిపోవలసినదిగా రాజగృహమునుండి ఆ బ్రాహ్మణునకు కబురు వచ్చెను. ఆ బ్రాహ్మణుఁడు దరిద్రుఁడు. రాజదానము గ్రహింప వలయునని తహతహ లాడుచుండెను. "గృహము నందలి బిడ్డను రక్షించు వారెవర' ని దిగులు వహించుండెను. ఇల్లు వీడిచేయుటకు తోఁచక క్రొంతసేపు తటపటాయించెను. అంతలో అతనికి తాపు పెంచు ముంగిస సంగతిగుర్తు వచ్చెను. వెంటనే లేచిపోయి, ఆ ముంగిని బిడ్డయున్న గదిలోనికి తీసికొని వచ్చెను. ఉయ్యాలలో సుఖముగా నిద్రించుచున్న బిడ్డను చూపెను. ఆ బిడ్డను తాను వచ్చుసంతవఱకు రక్షించుచుండ వలయునని సైగలు చేసి ముంగికి తెలియఁజేసెను.

అంత బ్రాహ్మణుఁడు తృప్తుఁడై దానమువట్టుటకై త్వర త్వరగ రాజగృహము కు పోయెను. దానము స్వీకరించి, బిడ్డ ఏమైనదోయనుభయముచే హుడావుడిగా ఇంటికివచ్చుచుండెను.

ఇట ముంగి బిడ్డను వేయి కండ్లతో కాపాడుచుండెను. ఉయ్యాల చేరులనుండి, పైనుండిఒక త్రాచుపాము దిగివచ్చు చుండెను.

ముంగి అది చూచి, తటాలున చేరులపై కెగిరి త్రాచును పెక్కు ఖండములుగా ఖండించెను. దాని ముఖము నిండ నెత్తురు అలముకొనెను.

ఆసంతోషవార్తను తెలుపుటకై అది యింటి బయిట వాకిటికి వచ్చి యజమానుని రాకను నిరీక్షించుచుండెను.

ఆసమయమునందే బ్రాహ్మణుడు ఇంటిని సమీపించెను. నెత్తుటి ముఖముతోనున్న ముంగిసనుచూచెను. అది బిడ్డను చంపి వచ్చుచున్నదని ఊహించెను కోపపరవశుడయ్యెను.

కోపముచేఁ బడలు తెలియకయున్న యాబ్రాహ్మణుడు యుక్తాయుక్త వివేకహీనుడై తనచేతి దుడ్డుకట్టతో ముంగి తలపై కొట్టెను. విలవిల కన్నుకొనుచు ఒక్క అఱఅచి ఆ ముంగిచని పోయెను.

బ్రాహ్మణుడు గడగడ వణకి పోవుచున్న పాదములతో బిడ్డయున్న గదిలోనికి పోయెను. ఉయ్యాలలో బిడ్డడు సుఖముగా నిద్రించు చుండెను.

క్రింది భాగమున ఖండఖండములుగా పడియున్న సర్పమును చూచెను. ఖండములనుండి ఇంకను స్రవించుచున్న రక్తమును చూచెను. క్షణములో అతనికి జరిగిన సంగతి అంతయు తెలిసిపోయెను.

పరిసమాప్తి : ఆహా ఆతఁడు ఎంత కృతఘ్నుఁడు ఆలోచింపక, తొందరపడి అకార్యమును చేసినబ్రాహ్మణుడు పొందిన దుఃఖము వర్ణింపరానిది. ఆ దుఃఖాధిక్యముచే అతని కన్నులు లొట్టలు పడినవేమో

ప రా మ ర్శ

ప్రశ్నలు

ఆసమగ్ర కథాపూరణ సందర్భమున మనముగుర్తించఁదగిన బలసిన యంశము లెవ్వి?

అభ్యాసము.

క్రింది మూడవల పాఠమునకో ఆమ్రఫలథమ పూరించువది దానికి శీర్షికను నిర్ణయించవది

ఒక పక్క ఆహోర్థము తెలుసుకొనుట—ఏమియో దొరకక పోవుట — వది ఆరటల చక్కని పైరును చూచుట —వది దాటుట కాలోచించుట — ఒంటె కనబడుట — తన్ను వీపు మీద నెక్కించుకొని వడిదాటుమని కోరికొనుట— పైరు పంట లను అవి రెండును తినుట — భోజనావసరమగు పక్కకు పోయుట —పైరులు దున్నుట — పక్క పటుకొనుట——

ప్రకరణము

వార్తా పరిచ్ఛేద వ్యాసము

News Paragraphs

వచ్చిన వార్తలను సంగ్రహించి ఒక్కొక్క పరిచ్ఛేద ముగా,తంతిద్వారా పంపుట కనువగునట్లుగా పత్రికా విలేఖ రులు మొదలగువారు చేయుచుందురు. అట్టిదానిని వార్తాపరి చ్ఛేద మందురు

వార్తాపరిచ్ఛేదము ఒక పూర్తి వ్యాస మనియే భావింప వలయును. వార్తాపరిచ్ఛేదము నందును విషయము, ముఖ్యాంశ స్థానము ముందు మొదలగు పరిచ్ఛేదలక్షణము లన్నియు నుండవలయును ఉపక్రమము వివరణము ఉపసంహారము అను వ్యాసలక్షణము లుండవలయును.

వార్తా పరిచ్ఛేదవ్యాసమునందు వార్తయందలి ముఖ్యాంశ ములు మాత్రమే గ్రహించి పరిచ్ఛేద నియమములం బాటిం చుచు, వ్యాసమును పూర్తి చేయవలయును

వార్తా పరిచ్ఛేదవ్యాసములు వార్తా పత్రికలు మొద లగు వానికి పంపుటకు వీలుపడుచుండును.

ఈక్రింద వార్తా పరిచ్ఛేదవ్యాసము వ్రాయఁబడు చున్నది. అందలి అంశములను జాగ్రత్తగా పరిశీలించునది.

జాతీయపతాకా ప్రతిష్ఠాపనము.

(నేడు మా గ్రామమునందు జాతీయపతాకమురాష్ట్ర పతిచే ప్రతిష్ఠాపింపఁ బడినది. ఆ సమయమున వారు ఈ క్రింది విధముగ జెప్పిరి.)

"మన జాతీయపతాక మన దేశ ప్రతిష్ఠకుచిహ్నము. మన దేశీయ మహావీరులు చేసిన త్యాగములకు ఫలితము. మన జెండా యందు కాషాయము, తెలుపు, ఆకుపచ్చ రంగులు కలవు. అవి త్యాగమును పవిత్రతను అభివృద్ధిని సూచింపును. ఈ మూఁడు రంగులచే శోభించునది గాన మన జెండాను త్రివర్ణపతాక మందురు మధ్యనుండు తెలుపు రంగునందు అశోకధర్మచక్రము గలదు అది మనకు ధర్మ మార్గమును సూచించు చుండును. ఇట్టి మహత్తర సంప్ర దాయములో నెప్పుచున్న మన జెండా ఎవ్వరును ఆకాశ వీధులయందు ఎగురుచుండు గాక ప్రాణము లొడియెనన్ను మన పతాకను సంరక్షించుటను చుందుము గాక!

పరామర్శ

ప్రశ్నలు:

వార్తాపరిచ్ఛేదవ్యాస మన కేమి? ఇట్టి వ్యాసములు వ్రాయుటలోను మనము ముఖ్యముగా గమనింపవలసిన విషు లెవ్వి?

సాధకము

ఈ క్రింది వానిని గురించి వార్తాపరిచ్ఛేదమును వ్రాయుడు
1 మహాత్మాగాంధి గుండర్శనము, 2 మద్యపాననిషేధ ప్రయోజనములు, 3. మీరు విన్న లేదా చూసిన ప్రసంగము, 4. కరదీపిక, 5. గాలివాన

6 వ పా ర ము

సూచ్యంశ వివరణ వ్యాసము

(Collection of information from more than one source on a given topic and making a coherent account)

శీర్షికగా నిచ్చిన యొక వాక్యమునుగాని, సామెతనుగాని, పరిచ్ఛేదమునుగాని వివరించి వ్యాసరూపమున వ్రాయుటయే సూచ్యంశ వివరణ వ్యాసమనఁ బడును.

ఇట్టి వ్యాసమును వ్రాయునపు డీ క్రింది యంశములను జాగ్రత్తగ గుర్తించుకొనవలయును.

1 శీర్షికను భాగుగా పఠింపవలయును.

2. శీర్షికయొక్క భావమును సమగ్రముగావివరింపవలయును.

3. శీర్షికయందలి భావమును గఱించి ఇతరులు చెప్పిన యభిప్రాయములేవేని తెలిసియున్నచో వానిని వివరింపవలయును.

4. ఆవసర మగుచో ఉదాహరణముగా ఒక కథనుగాని ఒక సంఘటనమునుగాని వ్రాయనగును.

5. శీర్షికను పోలఁగించినను వ్యాస స్వభావమే శీర్షికను సూచింపనదిగా నుండవలయును.

ఈ క్రింది శీర్షికను చదువుకొని, దాని భావమును వ్యాస రూపమును వివరించుము.

" పరధర్మా వరణ సుఖముకంటె స్వధర్మాచరణ మరణముమేలు "

పై సామెతనుబట్టియే ధర్మము రెండు విధములుగా నుండునని మనము గ్రహింపగలుచున్నారము. స్వధర్మము, పరధర్మము అనునవే ఆ విధములు

స్వధర్మమనగా మనసంఘము చేతను, మన మత గ్రంథములచేతను, మన ఆచార సంప్రదాయముల చేతను విధింప బడిన ధర్మము.

పరధర్మమనగా వారివారి సంఘముల చేతను, వారి వారి మత గ్రంథముల చేతను వారివారి ఆచారసాంప్రదాయముల చేతను పరులకు విధింప బడిన ధర్మము.

ఎన్నికష్టములు గలిగినను ఎన్నిబాధలు కలిగినను. చివరకు మరణము కల్పించినను, స్వధర్మమును అనుష్ఠించుటయే మేలు. ఎన్నిసుఖములు గలిగినను, ఎంత సుకరముగా నున్నను పరధర్మమును అనుసరింపరాదు. ఇదియే పై శీర్షిక యొక్క ముఖ్య భావము.

పూర్వము అర్జునుడు యుద్ధరంగమున కౌరవసేనను, అందలి తన బంధువులను గురువులను చూచి జాలిచెంది, వారిని చంపజాలనని పట్టు పట్టెను. అపుడు శ్రీకృష్ణుడు అర్జునా క్షత్రియునకు యుద్ధముచేయుట స్వధర్మము. అనవసరమ్ము పరధర్మపు మాటలు మాని యుద్ధము చేయుము. శత్రువులను సంహరింపుము రాజ్యము ఆక్రమింపుము " అనిబోధించెను శ్రీకృష్ణుని బోధ లాలించి యుద్ధమొనరించి అర్జునుడు జయము పొందెను.

భారతదేశమున పరులచేతను పరధర్మముల చేతను ప్రేరితులై హిందువులు మహమ్మదీయులు అనవసరముగా కలహించుకొనుచుండగా స్వధర్మప్రేరితుడై జంకి అను మాట ఎఱుగక మన మహాత్ముడు ఏమియొనరించెనో చూడుడు. కాలినడకతో నౌఖాళీ ప్రదేశమంతయు సంచరించి 'ఈశ్వర అల్లా తేరేనామ్' అను దివ్యసందేశమొసగి అచట శాంతి నెలకొల్పెను.

పశ్చిమ పాకీస్థానమున హిందువులమధ్యను మహమ్మదీయుల మధ్యను పరధర్మప్రేరితముగా దుండగములు చెలరేగగా ఆ దృశ్యములను జూడలేక మహాత్ముడు ఇరుమతములవారిని మందలించి, కర్తవ్యమును బోధింపసాగెను.

ఆ మహాస్వధర్మాచరణమున మహాత్ముడు చిఱునవ్వుతో ప్రాణబలిదాన మొసంగెను. మహాత్ముని స్వధర్మనిష్ఠను గొనియాడుటకు మనకు శక్తి ఎక్కడిది

పరామర్శ

ప్రశ్నలు

సూక్ష్మాంశ వివరణవ్యాస మవసేమి? ఇట్టి వ్యాసము లి మయు సంపాదన మవశ్యము సాధ్యపడును?

సాధకము

ఈ క్రింది శిక్షకుడు చదివికొని వివరణవ్యాసములు వ్రాయుడు

1 జనని కథ జన్మభూమి కథ స్మర్తుకుంటె రీతులు.
2 తల్లిమాన ధర్మము మొదలుకొండ చేరము
3 ఆత్మవిశ్వాస మే శ్రేయస్కరము
4 అహింసా ధర్మమే శ్రేయము

ఈ అమూల్య గ్రంథమును ఎవరు ? కాలు కదుపక ఎవరు ?
ఈ దారిద్ర్యము కంటె మరణము మేలు.

7 వ పా ర ము

చి హ్న వి శ దీ క ర ణ వ్యా స ము

((Explanation of given diagrams and charts)

కొన్ని చిహ్నములిచ్చి, ఆ చిహ్నములకు ఒక పటము నందు గుర్తించి వానిని విశదీకరించుచు, వ్రాయు వ్యాసమే చిహ్న విశదీకరణ వ్యాస మనఁబడును.

చిహ్నవిశదీకరణవ్యాసము వ్రాయునపుడు ఈ క్రింది యంశములను జాగ్రత్తగా పరిశీలింపవలయును

1. చిహ్నములను జాగ్రత్తగా పరిశీలింపవలయును.
2. పటమునందలి చిహ్నములను జాగ్రత్తగా గుర్తించి చక్కఁగా విశదీకరింపవలయును
3. ఈ క్రింది చిహ్నములనుజూడుము




ఉ
ప
తూ
ద

పైచిహ్నముల సాయమున క్రింది గ్రామమునందలి వివిధ విశేషములను విశదీకరించుచు, గ్రామము నందలి సౌకర్యములను వేకొ్కనునది.

పటమునందలి విషయములు క్రింద విశదీకరింపఁబడు చున్నవి. పటమునందలి గ్రామము ఉత్తర దక్షిణములకు వ్యాపించియున్నది.ఉత్తరమున రైలుబాట గలదు. దక్షిణ దిక్కున కాలువ గలదు. రైలుబాటకు వాయువ్య మూలగా ఊరి వెలుపల చెఱువుగలదు.

కాలువకు ఉత్తరముగా పొలములు గలవు. దక్షిణ ముగా తోఁటలు గలవు.రైలు బాటకును,కాలువకును మధ్యగా ఉత్తర దక్షిణముగా రోడ్డు కలదు. రోడ్డునకు తూర్పు వడమ రలందు గృహములు గలవు.

రోడ్డు తూర్పు భాగమున దేవాలయము కలదు. అందుచే తూర్పు భాగమున హిందువులు నివసించుచున్నా రని మన మూహింపఁ గలము.

పడమటి దిక్కు పైభాగమున మసీదు గలదు.అందుచే ఆ భాగమున మహమ్మదీయులు నివసించు చున్నారని మన మూహింపఁ గలము. పడమట క్రిందిభాగమున 'చర్చి'కలదు. అందుచే అచట క్రైస్తవులు నివసించు చున్నారని మన మూహింపఁ గలము.

పొలములకు పైభాగమున రోడ్డునకు తూర్పువైపుగా ఒక బావి గలదు. ఊరికొక బావియే యుండుటచే గ్రామస్థు లందఱును అందే నీరు తోడుకొనుచుందురని మన మూహింపఁ గలము.

పై వివరణముచే గ్రామము వాసయోగ్య మైనదని మనము తెలిసికొనఁగలము. ప్రయాణసౌకర్యములును గలవు. నీటి సౌకర్యములును గలవు. పొలము లుండుటచే ధాన్యము సమృద్ధిగ పండును. తోట లుండుటచే పండ్లు వగైరా దొరకును. గ్రామ మంతకును ఒకే బావి యుండుటచే గ్రామస్థులందఱు ఐకమత్యముతో మెలగుచుందురని మనము తెలిసికొనఁగలము.

పరామర్శ

సాధకము –

కొన్ని చిహ్నములను దెలిపి వాని వివరణము దెలిపి ఒక పటము నందు గుర్తించుము అ చిహ్నములనుబట్టి ఒక చిహ్న విశదీకరణ వ్యాసము వ్రాయుటది ఆ పటము దేనిని సూచించుచున్నదో వివరించుటది.

8 వపారము

విశదీకరణ వ్యాసము

(Comprehension)

పద్య కథలనిచ్చి వాని భావమును విశదీకరించునది యని యనుగుట నేటి విద్యాప్రణాళిక యందు ప్రముఖస్థాన మాక్రమించినది.

పద్యకథల భావమును విశదీకరించు సందర్భమున ఈ క్రింది యంశములు జాగ్రత్తగా గమనించ వలయును.

1. పద్యకథ యందలి కఠినపదములయు, మాఱుమూల పదములయు అర్థమును దేలికపదములలో నుంచవలయును.

2 దీర్ఘవాక్యములను చిన్నచిన్న వాక్యములుగా మార్చు కొనవలయును.

3. దూరాన్వయము గల వాక్యముల యందు అన్వయసౌలభ్యమును చొప్పింప వలయును

4 ఆలంకారిక భాషను సామాన్య భాషలోనికి మార్చ వలయును.

5. అవసర మగుచో అలంకార వివరణయు చేయవగు.

6. భావక్లిష్టతగల ఘట్టముల యందు స్పష్టతను ప్రకాశింప జేయవలయును.

7. మూలమునందలి యేభావమునకుగాని విశదీకరణమునందు విడిచిపెట్టరాదు.

8. మూలమున లేని భావములను విశదీకరణమున ప్రవేశ పెట్టరాదు.

9. మూలము నందలి పంక్తి పంక్తినిని వాక్యవాక్యమునకును విశదీకరణము చేయవలసిన పనిలేదు.

10. మూలమునందలి కఠిన పదములకు సులభపదములను మాత్రము వాడుచు, అన్వయ క్లిష్టతను గమనింపకయే, విశదీకరణము చేయరాదు. అట్టిది విశదీకరణ మనిపించు కొనఁ జాలదు.

11. విశదీకరణ వ్యాసమునందు స్పష్టతయు రక్తియు, సర్వత్ర ప్రకాశించు చుండవలయును.

12 విశదీకర వ్యాసము స్వతంత్రముగా మనోహరముగా తేటతెల్లముగా నుండవలయును.

13 విశదీకరణ వ్యాసము చదువు సందర్భమున మూలపద్య కథాదర్శనాపేక్ష ఎంతమాత్రము జనింపరాదు.

14 విశదీకరణ వ్యాసమునందు పద్యకథ యందలి సొంపు ఒప్పించుట కష్టసాధ్యము; దుర్ఘటము కూడను.

వచన రచనమునకును పద్య రచనమునకును గల భేదమే యిట్టి ఫలితమునకు కారణము. పద్య రచనమునందు పదము పొందిక గాంభీర్యము మొదలగు వానియందు భావము ఇమిడి యుండును.

ఈక్రింది పద్య కథను శ్రద్ధగ చదువుకొని అందలి విషయమును వ్రాయుడు.

గార్గ్యుడను విప్రుడొకరుడు
దుర్గారాధనముఁ జెక్కఁ దొసఁగులఁ బడుచున్
దుర్గాటవిలోఁ జేయ ని
ర్గళగతిఁ దన్నుఁజూచి, యీ యంబికయున్ 1
వరమడుగు" మనిన ప్రొక్కుచు
సరభసమగు కాంక్షతోడ సంజీవని
నిర్భర కరుణ న్నాకొసఁగుము
రమేశ్వరి "యనినఁ గొన్ని పచ్చని యాకుల్. 2
తలఁచిన మాత్ర నాత్మకరతామరసంబున నున్న వాని ని
మ్ములఁ గృపసేసి వీనిరసమున్ బయిఁజై జిలికిం౦గా శవ
మ్ములకును ప్రాణముల్ కలిగి,ముందటిరూపమువచ్చి తేజమున్
బలమునుజెంది, పూర్వ గుణభంగిఁజరించుటకల్గునెల్లెడన్. 3
ఎండవు తఱుగవనుచు నిడి,
చండిక, పొడ గానరాక చనుటయు. మదిలో

నిండిన సంతనమున వి
ప్రుండనిక్రొని, యాత్మపురము ప్రోవ నొకరుఁడున్. 4
చనునెడ నిర్మనుష్యమగు చక్కటి నప్పెను గాన, నెండిపో
యిన యొక పుండరీకశవ మీరము వెల్పలనున్నఁ జేరఁగాఁ
జని తనకన్న యూషధముశ క్తి నిజంబుగ జూడనెంచి చే
త నలిపి యాకులం బసరు దానిపయిం బిడిచెఁ గుబుద్ధియై. 5
విడిచిన నేమి చెప్ప నతిభీకర దుస్సహ పుండరీక ము
ప్పడ తన నిద్రమేల్కనిన పోలిక ప్రోగుచు బిల్లు లేచి. య
ప్పెడఁగగు విప్రుఁగూయిడఁగఁ జేసి,మృతుంబొనరించి మింగె
మేల్వడసియు, బుద్ధిచాలని యభాగ్యులు, తత్ఫలమందనేర్తురే.

లఘుటీక అంబిక = పార్వతీదేవి, ఆత్మకరతామరసంబునన్ తన చేతికోఁగల పద్మమున, పుండరీకము = పులి వెడఁగు=అవివేకి.

ప్రశ్నలు ప రా మ ర్శ

విశదీకరణము వ్రాయుటకు ముందుగా ఈ ప్రశ్నలకు జవాబులు వ్రాయవలసినది

1. గార్గ్యుఁడెట్టి తపస్సు ఎవరిని గుతించి చేసెను ?
2 అంబిక ప్రత్యక్షమై గార్గ్యునితో ఏమి చెప్పెను?
3 గార్గ్యుడు ఔషధశక్తిని ఎట్లు పరీక్షించెను ?
4 ఏమి జరిగెను ?
5 ఈ కథవలన నీతి ఎట్టిది ?

సాధకము :

ఇట్టి పద్యకథలను పెక్కింటిని చదువుకొని ప్రశ్నలు వేసికొని జవాబులు వ్రాసికొని విశదీకరణ వ్యాసములను వ్రాయుట అభ్యాసము చేసుకొనవలసినది

9 వ పా ర ము

సంగ్రహ వ్యాసము

(Prec s wri ing)

1. సంగ్రహ వ్యాసమనగా దీర్ఘవచన భాగమును సంగ్రహించి వ్రాయుట. వచన భాగము వ్రాతలో నుండవచ్చును. అచ్చులో నుండవచ్చును.

2 సంగ్రహించి వ్రాయుటలో ముఖ్యాంశముల కోట్టి లోపము కలుగనీయరాదు.

3 ముందుగా శీర్షికను నిర్ణయించి, తరువాత ముఖ్యాంశములను పొందుపఱుచుకొనవలయును

4. ముఖ్యాంశములను చూచినంత మాత్రముననే విషయ స్వరూప మంతయు అవగతమగునట్లు ండవలయును.

5. సంగ్రహవ్యాసము వ్రాయుటయన సామాన్యము కాదు. మనస్సు ఏకాగ్రీభూతము కావలయును. క్రమశిక్షణ బద్ధమై యుండవలయును. ముఖ్యముఖ్యాంశముల విభజనము చేసికొనుశక్తి కలిగి యుండవలయును.

6. పెద్దభావములను కొద్ది వాక్యములలో వ్రాయు శక్తిని క్రమాభ్యాసమున లభింపఁజేసికొనవలయును.

7. సంగ్రహ వ్యాసము కేవలము వస్తుప్రధానమైనది. అలంకారములకు పదాడంబరములకు అందు తావుండదు. వ్యాఖ్యలకుఁ గాని టీకలకుఁ గాని అందు అవకాశ ముండదు.

8. సంగ్రహవ్యాసము పూర్తిగా సొంతమాటలలో నుండవలయును.

9. సంగ్రహవ్యాసమునందు పరోక్షవాక్యములే ఉపయోగింపవలయును. ప్రత్యక్షవాక్యముల కందు తావులేదు.

10 సంగ్రహ వ్యాసమునందలి వాక్యములు అతుకుల బొంతగానుండరాదు. అందు అన్వయమునకుగానిరంజకత్వమునకు గాని ఎట్టి భంగము కలుగదీయరాదు.

11. సంగ్రహ వ్యాసము వ్రాయుటకుగాను ఇయ్యబడిన వచన భాగమును ప్రథమమున చక్కగాచదువుకొనవలయును అవసరమగుచో రెండు మూడు పర్యాయములైనను చదువుకొని ముఖ్యాంశములను గ్రహింపవలయును.

12. సంగ్రహవ్యాసము వ్రాసిన తరువాత అంశము లేవేని విడువబడినవేమో తెలిసికొనుటకు జాగ్రత్తగా చదువుకొనవలయును.

ఈ క్రింది వచన భాగమును జాగ్రత్తగా చదువుకొని సంగ్రహించి వ్రాయుడు.

(సంగ్రహవ్యాసము మొదటివ్యాసము సగము భాగమున కంటె మించరాదు.)

నరేంద్రుడు చదువుచుండగా ఆయన తండ్రి చనిపోయెను ఆస్థియంతయు ఋణదాతల పాలయ్యెను. బీదస్థితియందును బాలుడైన నరేంద్రుని కార్యదీక్ష ఆశ్చర్యము పుట్టించు చుండెడిది.

బీదతనముచే అతడు దవుడపుడు భోజనము లేకయేపాఠశాలకు పోవలసి వచ్చెడిది. అతడు ఉపవాసములైనను చేసెడివాడు కాని ప్రాణమిత్రుల యొద్దకూడ తనస్థితి బయల్పె

చెప్పువాఁడు కాడు. గృహమునందు తల్లి తోఁబుట్టువులను తాను మిత్రుల గృహమున భుజించివచ్చితినని యూరడింప వాఁడు అతడట్లే శ్రమించి పరించుచు బి. ఏ. పరీక్షయందు కృతార్థుఁ డాయెను.

బంధువులందఱు వివాహము చేసికొనుమనియు ఉద్యోగము చేయుమనియు నరేంద్రుని పెక్కు విధముల బలవంతపెట్టిరి. కాని నరేంద్రుని మనస్సు ఈ ప్రపంచ సుఖముల వైపునకు తిరుగలేదు. ఆతని మనస్సు భగవద్దర్శనముచేయుటయందు లగ్నమై యుండెను.

ఆతఁ డనేక గ్రంథములు చదివెను. పెక్కురు మహానీయులను చూచెను. భగవద్దర్శనము కొఱకు ఎందఱనోఆశ్రయించెను. వైరాగ్యము క్రమముగా ముదిరెను. భగవద్దర్శనము కొఱకు ఆతఁడు అల్లాడి పోవుచుండెను.

అట్టి స్థితిలో ఆతనికి రామకృష్ణపరమహంస అను నొక మహాజ్ఞాని దర్శనమయ్యెను. రామకృష్ణపరమహంససమస్తమునందును సమబుద్ధిగల మహానీయుఁడు. రామకృష్ణపరమహంస దర్శనముతో నరేంద్రుని మనస్సు కుదుట బడియెను. పరమహంసశిష్యుఁడై అతఁడు అఖండమైన జ్ఞానమును సంపాదించెను. పరమహంస సిద్ధిపొందగనే నరేంద్రుడు సన్యసించి వివేకానందుఁడను నామము ధరించెను.

1. ముఖ్యాంశములు —

1. నరేంద్రుని విద్యా దశ, 2. బీదతనము, 3. తండ్రి మరణము, 4. అభిమానము, 5. బాంధవులు, వివాహము

చేసికొమ్మని బలవంతపెట్టుట 6. నరేంద్రుని భగవద్దర్శనాపేక్ష 7 రామకృష్ణపరమహంస దర్శనము 8. శిష్యత్వము 9 సన్యాసము.

ఈ తొమ్మిది ముఖ్యాంశములమీద పది పదునొకండు వాక్యములు వ్రాసిన సరిపోవును. ఏపక్షమునను పండ్రెండు వాక్యములకు మించనీయరాదు

2 శీర్షికను నిర్ణయించుకొనుట మఱువరాదు

ప రా మ ర్శ

సాధకము

మీరు చదువు కథాభాగములుగాని వర్ణన భాగములుగాని తీసికొని సంగ్రహించి వ్రాయుటను అభ్యసించుడు

10 వ పా ఠ ము

1 వ్యా వ హా ర లే ఖ

అధికారులకు వ్రాయులేఖలు వ్యవహారలేఖ లనఁబడును.

పోస్టు మాస్టరు గారిక్షి వ్రాయు అర్జీ

పోస్టు మాస్టరుగారికి
జనరల్ పోస్టాఫీసు
హాస్పటల్ రోడ్డు
తెనాలి

15 చినరావూరు రోడ్డు,
తెనాలి,
15-3-49

2839

అయ్యా

ఈ నెల రెండవ తేదీ మస్తానన్నగారికి (ఆర్. విశ్వనాధము, 9 తంబుశెట్టివీధి జీటీ మద్రాసు) నూరు రూపాయలు మనియార్డరు చేసితిని దాని కూలూకు రసీదు నా